RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 452 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 2 ఆగస్టు 2025 | వెల : 4/-





## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




## సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఉపరాష్ట్రపతి పదవిని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల
- పదవి ఖాళీ అయితే వెంటనే భర్తీ చేయాలన్న నిబంధన ఉండటంతో ఉపరాష్ట్రపతి రాజీనామా అధికారికంగా ఆమోదం పొందిన వెంటనే సన్నాహాలు
- లోక్ సభ, రాజ్యసభల్లో సభ్యులంతా ఓటు హక్కు కలిగి ఉంటారు
- రాష్ట్రపతి ఎన్నికల్లో అయితే ఎమ్మెల్యేలు కూడా ఓటర్లుగా కూడా ఉంటారు.

## అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు

# చేయకూడదు

- కమ్యూనిస్టులు సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వల్లే మేం అధికారంలోకి
- అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను
- అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారు
- "తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు



హైదరాబాద్

అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. "తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నా. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో - మిగతా3లో



## కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన పార్టీ

- దోస్తులకు దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి
- రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.ఫార్మా సిటీ భూముల వ్యవహారంలో మరోసారి తేలిపోయిందని అన్నారు. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందని చెప్పారు. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి, భూములను తిరిగి ఇప్పిస్తామని హామీఇచ్చి, వాటిని ఇతర అవసరాలకు రేవంత్ మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని విమర్శించారు. దోస్తులకు - మిగతా3లో

## మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి



- ఈసీని విడిచిపెట్టే ప్రసక్తే లేదు..!
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఈసీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టింది
- ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయి
- లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



## రష్యాతో భారత్ చమురు బంధమే..

- తమకు చికాకు తెప్పించే అంశం
- అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో
- 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లే ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధ ప్రయత్నాలను నిలబెట్టడానికి సాయపడుతోంది.





## అనిల్ అంబానీకి కొత్త కష్టాలు

- రిలయన్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ
- ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఆగస్టు 5న ఢిల్లీలోని తన ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని సమన్లు
- గత వారం, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఢిల్లీ నుంచి ముంబై వరకు రిలయన్స్ గ్రూప్‌కు సంబంధించిన దాదాపు 35 ప్రదేశాలపై దాడులు
- ఈ దాడుల సమయంలో, అనేక పత్రాలు, ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ రికార్డులు, ఇతర ఆధారాలు స్వాధీనం

## ఎఫ్ 35 విమానాల కొనుగోళ్లకు బ్రేక్

- బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగులాంటి టారిఫ్‌ను సంధించారు.
- భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది
- ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్-అమెరికా మధ్య చర్చలు



## తెలంగాణలో గొర్రెల కుంభకోణంపై

## ఈడీ సంచలన ప్రకటన



హైదరాబాద్

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సంచలన ప్రకటన చేసింది. గొర్రెల పంపిణీ పథకంలో వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగినట్లు అధికారిక ప్రకటన చేసింది. 'గొర్రెల పంపిణీ పథకంలో - మిగతా3లో

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై

# కమిటీ ఏర్పాటు!



- సీఎం రేవంత్‌రెడ్డికి అందిన కాళేశ్వరం కమిషన్ నివేదిక
- కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయి
- దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం
- వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయి
- ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారు
- ఆర్థిక అవకతవకలు జరిగాయి

హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదికను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల - మిగతా3లో

## యాదాద్రి పవర్ ప్లాంట్

# మొదటి యూనిట్ జాతికి అంకితం!

- రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చాం
- రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.
- 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం,9
- 70కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పనులకుశంకుస్థాపన చేసిన మంత్రులు



నల్గొండ

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది. దీంతో విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ ను ప్రభుత్వం జాతికి అంకితం చేసింది. గత ఏడాది డిసెంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి రెండవ యూనిట్‌ను జాతికి అంకితం చేశారు. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తితో కాంతులు - మిగతా3లో

# సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక



**న్యూఢిల్లీ :** ఉపరాష్ట్రపతి పదవిని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పదవి ఖాళీ అయితే వెంటనే భర్తీ చేయాలన్న నిబంధన ఉండటంతో ఉపరాష్ట్రపతి రాజీనామా అధికారికంగా ఆమోదం పొందిన వెంటనే సన్నాహాలు ప్రారంభించింది. ఓటర్ల జాబితాను రెడీచేసింది. లోక్ సభ, రాజ్యసభల్లో సభ్యులంతా ఓటు హక్కు కలిగి ఉంటారు. రాష్ట్రపతి ఎన్నికల్లో అయితే ఎమ్మెల్యేలు కూడా ఓటర్లుగా కూడా ఉంటారు.కానీ ఉపరాష్ట్రపతి పదవికి మాత్రం పార్లమెంట్ సభ్యులు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఏడో తేదీ నుంచి నామిషన్లు ప్రారంభమవుతాయి. 21వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరిస్తారు. పోలింగ్ అవసరం అయితే వచ్చే నెల తొమ్మిదో తేదీన నిర్వహిస్తారు. అదే రోజు కౌంటింగ్ నిర్వహిస్తారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరు అన్నదానిపై అధికార ఎన్డీఏలో ఇంకా క్లారిటీ లేదు. బీహార్ సీఎం నితీష్ కుమార్ తో సహా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి. నామినేషన్లకు చివరి తేదీ ఆగస్టు 21వ తేదీ కాబట్టి.. చివరి వరకూ నిర్ణయం తీసుకునే అవకాశం ఉండదని భావిస్తున్నారు. నామినేషన్ల గడువుకు రెండు రోజుల ముందు బీజేపీ హైకమాండ్ పేరును ఖరారు చేసే అవకాశం ఉంది. ఎవరూ ఊహించని అభ్యర్థులను రంగంలోకి తీసుకు వచ్చే చాన్సులు ఉన్నాయి. బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉపరాష్ట్రపతిని ఎంపిక చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. మిత్రపక్షాలకు ఇచ్చే అవకాశం లేదని.. బీజేపీ నుంచి మాత్రమే ఉపరాష్ట్రపతి ఉంటారని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. మరో వైపు ఇండియా కూటమి అభ్యర్థిని నిలబెట్టకపోతే ఏకగ్రీవం అవుతుంది. పోటీకి అభ్యర్థిని పెట్టాలని ఇండియా కూటమి భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే ఓటింగ్ ఖాయం. ఓటింగ్ జరగాల్సి వస్తే సెప్టెంబర్ 9న నిర్వహిస్తారు. కౌంటింగ్ కూడా అదే రోజు జరుగుతుంది. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నికైన, నామినేటెడ్ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటుంది. ఎన్నిక ఒకే బదిలీ ఓటు ద్వారా జరుగుతుంది. గెలుపొందడానికి అభ్యర్థికి సభలోని మొత్తం ఓట్లలో సగం కంటే ఎక్కువ అంటే సాధారణ మెజారిటీ అవసరం. అభ్యర్థి నామినేషన్‌ను దాఖలు చేయడానికి కనీసం 20 మంది ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ప్రతిపాదకులుగా, 20 మంది బలపరిచేవారిగా సంతకం చేయాలి. ఉపరాష్ట్రపతి పదవీకాలం 5 సంవత్సరాలు. 2025 జులై 21న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఆరోగ్య కారణాలతో రాజీనామా చేశారు. దీంతో కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ప్రస్తుతం జరిగేది ఉపఎన్నిక కాదు. అందుకే ఎన్నికయ్యే వారు ఐదేళ్లు పదవిలో ఉంటారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు . రాష్ట్రపతి పదవి ఖాళీ అయినప్పుడు తాత్కాలిక రాష్ట్రపతిగా విధులు నిర్వహిస్తారు .

# బయటపడుతున్న ధర్మస్థలి పాపాలు



**బెంగళూరు :** ఒక్కడు. ఎస్ ఒకే ఒక్కడు. పాపభీతితో నోరువిప్పాడు. ప్రాణభయంతోనే ఆ పనిచేశానంటున్నాడు. లెక్కలేనన్ని శవాలను అతనే పూడ్చేశాడు. అనాథశవాలు కాదు. రాబందుల్లాంటి మనుషులు రాక్షసంగా పీక్కుతిన్న శవాలు. స్కూలుకెళ్లే పిల్లలు, ఒంటరి మహిళలు, నోరెత్తలేని పేదలు.. ఇలా వందలమంది శవాలు. ఒంటిమీద నూలుపోగులేని మృతదేహాలు. ధర్మస్థల మట్టిలో వాటి అవశేషాలకోసం అన్వేషణ మొదలైంది. నా చేతులతోనే వందలశవాలను ధర్మస్థలలో చాలాచోట్ల పూడ్చేశానంటూ వాంగ్మూలమిచ్చాడో వ్యక్తి. 1995 నుంచి 2014 డిసెంబరు వరకూ ధర్మస్థలలోని దేవాలయంలో పనిచేసిన ఒకప్పటి పారిశుధ్య కార్మికుడి వాంగ్మూలం ఇప్పుడు కర్నాటకని షేక్‌చేస్తోంది. సంచలనం కోసం చెప్పలేదతను. ఆధారాలు చూపిస్తానంటున్నాడు. ఎవరు చేశారో చెబుతానంటున్నాడు. ఎవరూ నమ్మరేమోనని తాను పూడ్చిన ఓ శవం ఎముకలను ఫొటోలు తీసి చూపించాడు. తనను ఎవరైనా చంపేసినా నిజం బయటికి రావాలని తనకు తెలిసిందంతా సీల్డ్ కవర్‌లో పెట్టి సుప్రీంకోర్టు న్యాయవాదికి ఇచ్చాడు. లైడిటెక్టర్ పరీక్షకైనా రెడీ అంటున్నాడు. తాను పూడ్చేసిన మృతదేహాల్లో 12నుంచి 15ఏళ్ల అమ్మాయిలతో పాటు మహిళలు, మగవారు కూడా ఉన్నారని ఆనవాళ్లు చెబుతున్నాడు. తీవ్ర గాయాలు, యాసిడ్‌తో కాల్చేసిన మృతదేహాలను అతను పూడ్చేవాడు. లేదంటే చంపేస్తామని పని పురమాయించినవారు బెదిరించే వారు. తమ మాట వినకుంటే కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారంటున్నాడు ఆ సాక్షి.మృతదేహాలు పూడ్చేసి సాక్ష్యాలు లేకుండా చేయడంలో నిందితులకు సహకరించిన ఆ పారిశుధ్య కార్మికుడే ఇప్పుడీ కేసులో కీలక సాక్షి. 2014లో అతని కుటుంబానికి చెందిన ఒక అమ్మాయిని కూడా కొందరు వేధించటంతో కుటుంబంతో సహా రాత్రికిరాత్రి వేరేచోటికి పారిపోయాడు. పాపభీతి వెంటాడిందో ఏమో.. ఆ మృతదేహాలు గుర్తుకొచ్చి నిద్రలేని రాత్రులెన్నో గడిపాడేమో. మౌనంగా ఉండటానికి మనసు ఒప్పుకోవడం లేదంటూ బయటికొచ్చాడు. దిక్కులేని శవాల్లో పూడ్చేసిన ఆ మృతదేహాలకు అంత్యక్రియలు జరిగితే తన అపరాధ భావం కాస్తయినా తగ్గి వారి ఆత్మకు శాంతి కలుగుతుందని భావిస్తున్నాడు. నిందితులెంతో పలుకుబడి ఉన్నవారని, వ్యతిరేకించేవారిని చంపేస్తారని సంచలన స్టేట్మెంట్ ఇస్తున్నాడు. ఈ సంచలనాన్ని బయటపెట్టిన వ్యక్తి వివరాలను రహస్యంగా ఉంచారు. ఇప్పుడంతా అతన్ని భీమా అని పిలుచుకుంటున్నారు. రహస్య ప్రదేశంలో ఉంచి, పేరు, రూపం ఇతర వివరాలు బయటికి రాకుండా చూసుకుం టున్నారు. విచారణ కోసం నలుగురు ఐపీఎస్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది కర్ణాటక ప్రభుత్వం. సిట్ ఐదుగంటలపాటు భీమాను విచారించింది. అతను చెప్పిన 13 ప్రదేశాలలో అధికారయంత్రాంగం తవ్వకాలు మొదలుపెట్టింది. కూలీలు, చిన్న యంత్రాలు, జాగిలాల సాయంతో ధర్మస్థల పరిసరాల్లో మృతదేహాల కోసం తవ్వకాలు ప్రారంభమయ్యాయి. భారీ భద్రత మధ్య నాలుగురోజులుగా తవ్వకాలు కొనసాగుతున్నాయి. మొదట తవ్విన ఐదుచోట్ల ఎలాంటి అవశేషాలు లభించలేదు. కానీ ఆరో ప్రదేశంలో 15 మానవ ఎముకలు, కొన్ని లోదుస్తులు లభ్యమయ్యాయి. అవి ఇద్దరు మహిళలవని ప్రాథమికంగా అంచనావేస్తున్నారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు

# ఎఫ్ 35 విమానాల కొనుగోళ్లకు బ్రేక్



**న్యూఢిల్లీ :** భారత్‌పై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పిడుగు వేశారు. పాతిక శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి అనేక కారణాలు చెబుతున్నా.. అక్కసుతోనే ఈ టారిఫ్‌లు వేశారన్నది సుస్పష్టం. బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగులాంటి టారిఫ్‌ను సంధించారు. ఇది ప్యూర్ మైండ్‌గేమ్‌తో తీసుకున్న డెసిషన్. దీంతో భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది.ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్–అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈలోగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 7 నుండి ఈ సుంకాలు అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నివేదిక ప్రకారం, అమెరికాకు ఈ–35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి భారత్ నిరాకరించింది. అమెరికన్ ఉత్పత్తుల కొనుగోలును వేగవంతం చేయాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అమెరికా నుండి అదనపు రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం లేదని అధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఈ–35 స్టీల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోలుపై ఆసక్తి లేదని భారత్ అమెరికాకు తెలియజేసిందని పేర్కొంది.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 2025లో అమెరికాను సందర్శించారు. వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిశారు. ఈ సందర్భంగా, ట్రంప్ భారతదేశానికి ఈ–35 యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకొచ్చారు. అయితే దేశీయంగా రక్షణ పరికరాల ఉమ్మడి రూపకల్పన, తయారీపై దృష్టి సారించిన భాగస్వామ్యాలపై భారత ప్రభుత్వం ఎక్కువ ఆసక్తి చూపుతుందని అధికారులు తెలిపారు. దీనిపై భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించలేదు.ఆగస్టు 1 నుండి భారతదేశం నుండి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. రష్యా నుండి దిగుమతులకు శిక్షాత్మక చర్యగా భారతదేశంపై జరిమానాను కూడా విధించారు. ఇది 25 శాతం సుంకం నుండి వేరుగా ఉంటుంది. భారతదేశం సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నందున అమెరికా భారతదేశంతో సాపేక్షంగా తక్కువ వాణిజ్యం చేసిందని ట్రంప్ భావిస్తున్నారు. భారతదేశంపై డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన తర్వాత, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. సుంకాల ప్రభావాలను అంచనా వేస్తున్నామని, జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడానికి, ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పియూష్ గోయల్ అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవస్థాపకులు, ఎగుమతిదారులు, ఓంఎఇలు, పరిశ్రమలోని అన్ని వాటాదారుల రక్షణ, ప్రోత్సాహానికి మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతనిస్తుందని పియూష్ గోయల్ పార్లమెంటులో స్పష్టం చేశారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్పుపట్టిన కాంగ్రెస్ ఎంపీలు

**న్యూఢిల్లీ :** భారత్, రష్యా సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడాన్ని సొంత పార్టీకి చెందిన ఎంపీ శశిథరూర్ తప్పుబట్టారు. రాహుల్ వ్యాఖ్యలతో తాను విభేదిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.వాణిజ్య ఒప్పందాల గురించి మాట్లాడుతూ, భారత్–రష్యా ఆర్థిక వ్యవస్థలు ఇప్పటికే పతనమయ్యాయని, వాటిని మరింత దిగజార్చుకోవద్దని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ ట్రంప్ వాస్తవం చెప్పారంటూ రాహుల్ గాంధీ సమర్థించారు. రాహుల్ గాంధీ తీరుపై అధికార పక్షం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు సొంత పార్టీ నేతల నుంచి ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు.ట్రంప్‌ను రాహుల్ గాంధీ సమర్థించడంపై పార్లమెంటు వెలుపల మీడియా ప్రశ్నించగా, థరూర్ కొట్టిపారేశారు. భారత ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో అందరికీ తెలుసని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో ఎంపీ కార్తి చిదంబరం కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో విభేదించారు. ట్రంప్ సంప్రదాయేతర రాజకీయ నాయకుడంటూ చురకలు అంటించారు.


## అనిల్ అంబానీకి కొత్త కష్టాలు

**ముంబై :** రూ.17,000 కోట్ల బ్యాంకు రుణ మోసం కేసులో రిలయన్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఆగస్టు 5న ఢిల్లీలోని తన ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఇఆ ఆయనను ఆదేశించింది. గత వారం, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఢిల్లీ నుంచి ముంబై వరకు రిలయన్స్ గ్రూప్‌కు సంబంధించిన దాదాపు 35 ప్రదేశాలపై ఇఆ దాడులు చేసింది. ఈ దాడుల సమయంలో, అనేక పత్రాలు, ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ రికార్డులు, ఇతర ఆధారాలు స్వాధీనం చేసుకున్నాయి.రూ.10,000 కోట్ల నిధుల మళ్లింపునకు సంబంధించి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తన దర్యాప్తు నివేదికను ఇఆ, ఇతర రెండు కేంద్ర దర్యాప్తు సంస్థలకు సమర్పించింది. రుణ మొత్తాన్ని ఇతర కంపెనీలకు మళ్లించి, మనీలాండరింగ్ పరిధిలోకి వచ్చే నిర్దేశించిన ప్రయోజనం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించారని అందులో స్పష్టంగా వివరించింది. రిలయన్స్ గ్రూప్‌కు చెందిన అనేక కంపెనీలు యెస్ బ్యాంక్ నుంచి తగిన హామీ లేకుండా పెద్ద మొత్తంలో రుణాలు తీసుకున్నాయని, షెల్ కంపెనీల ద్వారా ఇతర పనులకు డబ్బు ఖర్చు చేశారని కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపించింది. ఈ కేసులో సీబీఐ గతంలో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది, ఆ తర్వాత ఇఆ దర్యాప్తు ప్రారంభించింది.66 ఏళ్ల అంబానీని ఏజెన్సీ ఢిల్లీ ప్రధాన కార్యాలయంలో హాజరు కావాలని కోరినట్లు అధికారిక వర్గాలను ఉటంకిస్తూ ఖుఎ నివేదించింది. గత వారం ఇఆ అంబానీ వ్యాపార సామ్రాజ్యానికి సంబంధించిన కార్యాలయాల్లో నిర్వహించిన వరుస హై–ప్రొఫైల్ సోదాల తర్వాత ఈ చర్య తీసుకున్నారు. ఆర్థిక అవకతవకలు, వివిధ రిలయన్స్ గ్రూప్ సంస్థలకు పంపిణీ చేసిన రుణాలను పెద్ద ఎత్తున మళ్లించడం వంటి ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థ జులై 24న విస్తృతమైన దాడులు చేసింది. ఇది ముంబైలోని 35 కంటే ఎక్కువ ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని వరుసగా మూడు రోజులుపాటు కొనసాగింది. రిపోర్ట్స్ ప్రకారం, ఈ సోదాలు 50కి పైగా కంపెనీలు, 25 మంది వ్యక్తులకు సంబంధించిన ప్రాంగణాలలో సాగినట్టు తెలుస్తోంది. వీటిలో అనిల్ అంబానీ కార్పొరేట్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న అనేక మంది కార్యనిర్వాహకులు ఉన్నారు.2017 –2019 మధ్య యెస్ బ్యాంక్ అంబానీ కంపెనీలకు అక్రమంగా రుణాలను మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా యెస్ బ్యాంక్ అంబానీ కంపెనీలకు పంపిణీ చేసిన సుమారు రూ. 3,000 కోట్లతో ముడిపడి ఉంది. లంచాలు, అక్రమ రుణ ఆమోదాలు జరిగినట్టుదర్యాప్తు సంస్థ అధికారులు గుర్తించారు. ఇక్కడ యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి వేర్వేరు సంస్థల ద్వారా నిధులు పొందారని ఆరోపణలు ఉన్నాయి. ఈ లావాదేవీలలో నకిలీ లేదా ఓల్డ్ డాక్యుమెంట్స్ ఉన్నాయా, వాటిలో సందేహాస్పద క్రెడిట్ ఆమోదం మెమోలు ఉన్నాయా అని ఇఆ ఇప్పుడు పరిశీలిస్తోంది. కొన్ని పెట్టుబడులు బేసిక్ రెస్పాన్సిబులిటీ లేకుండా లేదా బ్యాంకు అంతర్గత క్రెడిట్ విధానాలకు కట్టుబడి ఉండకుండా జరిగినట్టు అధికారులు ఆరోపిస్తున్నారు, ఇది వ్యవస్థాగత ఉల్లంఘనలకు పాల్పడటమేనని భావిస్తున్నారు. గ్రూప్‌లోని రెండు లిస్టెడ్ సంస్థలు, రిలయన్స్ పవర్ ,రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇఆ చర్యలను అంగీకరిస్తూ ప్రకటనలు జారీ చేశాయి. కొనసాగుతున్న దర్యాప్తు వారి కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపు, వాటాదారులపై “ఎటువంటి ప్రభావం చూపలేదని” నొక్కి చెప్పాయి. రిలయన్స్ కమ్యూనికేషన్స్ రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ దశాబ్ద కాలం నాటి గత లావాదేవీలపై మీడియా రిపోర్ట్‌లపై మాత్రం కంపెనీలు స్పందించలేదు.కేసు లోతుల్లోకి వెళ్తున్న కొద్దీ, దారి మళ్లించిన నిధులు, మళ్లించడానికి ఉపయోగించిన షెల్ కంపెనీల పాత్ర దేశంలో కార్పొరేట్ పాలన, బ్యాంకింగ్ పారదర్శకతపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

## రష్యాతో భారత్ చమురు బంధమే..

**న్యూ ఢిల్లీ :** రష్యాతో భారత్ చమురు బంధమే.. న్యూఢిల్లీతో చర్చల్లో తమకు చికాకు తెప్పించే అంశమని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో అన్నారు. .. ‘రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లే ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధ ప్రయత్నాలను నిలబెట్టడానికి సాయపడుతోంది. భారత్ కొంటున్న చమురుతోనే పుతిన్.. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇదే మతను ఇబ్బందిపెట్టే అంశమని స్పష్టం చేశారు.ఫాక్స్ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మార్కో రూబియో మాట్లాడుతూభారత్‌కు భారీగా ఇంధన అవసరాలున్నాయి. అన్ని దేశాల్లాగే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు చమురు, బొగ్గు, గ్యాస్ కొనగలిగే శక్తి భారత్‌కు ఉంది. అయితే, రష్యాపై పలు దేశాల ఆంక్షల వల్ల అక్కడ భారత్‌కు చమురు చౌకగా లభిస్తోంది. దీంతో న్యూఢిల్లీ తమ అవసరాల దృష్ట్యా రష్యా నుంచి చమురును తక్కువ ధరకు కొనుగోలు చేస్తోంది. దురదృష్టవశాత్తూ భారత్ చమురు కొనుగోలు వల్లే రష్యాకు నిధులు సమకూరుతున్నాయి. వాటిని మాస్కో.. ఉక్రెయిన్‌లో యుద్ధం కోసం వాడుకుంటోంది. ఇదే భారత్‌తో చర్చల్లో అమెరికాకు చికాకు తెప్పించే అంశం. ప్రపంచ వాణిజ్యంలో భారత్ వాటాదారు. వ్యూహాత్మక భాగస్వామి. అన్ని అంశాల్లో మాదిరిగా విదేశాంగ విధానంలోని ప్రతి విషయంలోనూ 100 శాతం సమయాన్ని కేటాయించడం సాధ్యంకాదు. అని అన్నారు.

## మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి



భారత ఎన్నికల సంఘంపై లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఈసీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టింది. దానికి సంబంధించి ఇవాళ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. అయితే ఈ సవరణను ముందు నుంచీ వ్యతిరేకిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రస్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని తాము ఎప్పటినుంచో అనుమానిస్తున్నామన్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు లోక్‌సభ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే ఈసీ వ్యవహారం బయటపడిందని చెప్పారు. ఆరు నెలలపాటు తాము సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను సాధించామన్నారు. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశమే ఉండదని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. బీజేపీ కోసమే ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని, ఇది దేశద్రోహం కంటే తక్కువేం కాదని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ తాము వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ దాక్కున్నా కనిపెడతామని వార్నింగ్ ఇచ్చారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ జాతికి అంకితం!

-మొదటిపేజీ తరువాయి

విరజిమ్ముతున్నాయి.రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను ప్రభుత్వం చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. 34,500 కోట్లతో నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్ల నిర్మాణాన్ని చేపట్టింది. దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో అతిపెద్దదైన యాదాద్రి పవర్ ప్లాంట్.. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో కాంతులు విరజిమ్మనుంది. ప్లాంట్ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సందర్శించి అధికారులతో ఎప్పటికప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు.దశల వారీగా పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తినీ ప్రభుత్వం జాతికి అంకితం చేస్తోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ లు పవర్ ప్లాంట్ ను సందర్శించారు. మొదటి యూనిట్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జాతికి అంకితం చేసి కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్(ఊూఆ) చేశారు. ఇప్పటికే రెండో యూనిట్ ను గత ఏడాది డిసెంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. ప్లాంట్ లో రెండు యూనిట్లను వాడకంలోకి తీసుకురాగా.. 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. జెన్ కో అధికారులు పవర్ ప్లాంట్ పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

**ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కు శంకుస్థాపన..**

పవర్ ప్లాంట్ ఆవరణలో రూ.928.52 కోట్ల అంచనాతో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ నిర్మాణానికి మంత్రులు



శంకుస్థాపన చేశారు. మొత్తం 3,52,771.02 చ.మీ.ల విస్తీర్ణంలో టౌన్ షిప్ నిర్మాణం జరగనుండగా, 2,21,903.67 చ.మీ.ల విస్తీర్ణంలో నివాస గృహ సముదాయాలతో టౌన్ షిప్ ను నిర్మించనున్నారు. పవర్ ప్లాంట్ పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించే 2026 మార్చి నాటికి వేల సంఖ్యలో ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు, ఇతర కార్మికులు ఇక్కడ రాత్రింబవళ్లు పని చేయనున్నారు. వీరంతా తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉండాల్సి రావడంతో టౌన్షి?పను జెన్కో నిర్మిస్తోంది. 11 అంతస్తుల బహుళ అంతస్తుల సముదాయాల్లో ఈ క్వార్టర్లు ఉండనున్నాయి. ప్లాంట్ లోని మూడో యూనిట్ రానున్న ఆగస్టు కల్లా, నాలుగో యూనిట్ అక్టోబర్ కల్లా, ఐదో యూనిట్ 2026 మార్చి కల్లా పూర్తి చేసి వాణిజ్య ఉత్పత్తి(సీవోడీ) ప్రారంభించాలని జెన్ కో లక్ష్యంగా పెట్టుకుంది. ఒకేచోట 4 వేల మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ కలిగిన ప్రాంతంగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం రికార్డులకు ఎక్కనుంది.

# కాళేశ్వరం రిపోర్ట్... అధికారులపై చర్యలేవి

**కరీంనగర్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు, అవకతవకలు అంటూ మొదటి నుంచి బలంగా విమర్శిస్తూ వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తరువాత విచారణ సంస్థల సిఫారసుల ప్రకారం చర్యలు తీసుకోవడంలో మాత్రం అంత వేగంగా అడు గులు వేయడం లేదు.2023 డిసెంబరులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణకు ఆదేశించడం.. ఆపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం చాలా వేగంగా సాగింది. అయితే విజిలెన్స్ విచారణ నివేదిక వచ్చినప్పటికీ.. చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుందనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు తరువాత కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్, ఎన్ఫో ర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. దాదా పు ఏడాదికిపైగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చేసిన విచారణలో అత్యంత కీలకమైన సమాచారం, రికార్డులు, ఫైళ్లు బయట కు వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైనింగ్, నిర్మాణ ప్రారంభ పనుల నుంచి మొదలుకుని.. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ ఏడో నెంబరు బ్లాక్ కుంగుబాటు వరకు అస లు ఏం జరిగింది.. ఎలాంటి లోటుపాట్లు ఉన్నాయి.. ఎవరి బాధ్యత ఎంతవరకు ఉం ది.. ఎవరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. తదితర అన్ని అంశాలతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రాష్ట్ర విజిలెన్స్ కమి షన్‌కు నివేదికను ఇచ్చింది. దీనిని పరిశీలించిన విజిలెన్స్ కమిషన్ ఎవరెవరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సిఫా రసు చేస్తూ.. 18.3.2025న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందించింది. దాదాపు 10 పేజీల విజిలెన్స్ కమిషన్ నివేదికలో.. ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతోపాటు బాధ్యులైన వారి సబార్డినేట్స్‌పై కూడా చర్యలు తీసుకునేందుకు ఆలోచించాలని స్పష్టంగా సిఫారసు చేసింది. బాధ్యులైనవారిని పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ కమిషన్ సిఫారసులను 18.3.2025న ప్రభుత్వానికి కమిషన్ లేఖ రాసింది. అంటే ఇప్పటికి దాదాపు నాలుగున్నర నెలల కాలం గడిచింది. ఇప్పటివరకు అటు ఆర్థిక శాఖ, ఇటు నీటిపా రుదల శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలుగా (విజిలెన్స్ కమిషన్ పేర్కొన్న ఏప్రిల్ 2015 నుంచి 21.10.2023 వరకు) పనిచేసిన ఐఏఎస్ అధికారులపై చర్యలు తీసుకోవడానికి మాత్రం ప్రభుత్వం జంకుతూనే ఉన్నట్టు కనపడుతోంది.విజిలెన్స్ కమిషన్ పేర్కొన్నట్టు.. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేసినప్పటి నుంచి మేడిగడ్డ బ్యారేజీ ఏడో



బ్లాక్‌కు పగుళ్లు వచ్చి కుంగినప్పటి వరకు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ/స్పెషల్ చీఫ్ సెక్రటరీలుగా పలువురు పనిచేశారు. గతంలో సీఎస్‌గా చేసి రిటైర్డ్ అయిన ఎస్.కె. జోషి అంతకుముందు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేశారు.తరువాత వికాస్‌రాజ్ నీటి పారుదల శాఖ సెక్రటరీగా, ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జనవ రి, ఫిబ్రవరిలో చీఫ్ సెక్రటరీగా పనిచేసిన సోమేశ్‌కుమార్ నీటిపారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగాకూడా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత రజత్‌కుమార్ 2021 ఫిబ్రవరి నుంచి 2023 నవంబర్ వరకు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. వీరెవరికీ నోటీసులు ఇవ్వలేదు. చర్యలు తీసుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి, అక్రమాలు, అవకతవకలు జరిగాయని బలంగా చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ సంస్థల నుంచి వచ్చిన నివేదికల ప్రకారం చర్యలు తీసుకోవడానికి మాత్రం ఎందుకో తాత్సారం చేస్తున్నట్టుగా అర్థమవుతోంది. ఎంత బలంగా విమర్శలు చేశారో.. అంతే వేగంగా విచారణకు ఆదేశించిన ప్రభుత్వం.. చర్యల విషయంలో మాత్రం ఆ వేగాన్ని ప్రదర్శించడం లేదనే విమర్శలు వినపడుతున్నాయి.పైపెచ్చు.. కేవలం ఇంజినీ ర్లనే బాధ్యులుగా చేస్తున్నారని, ప్రాజెక్టులకు సారథ్యం వహించిన ఉన్నతాధికారులు, ఐఏఎస్‌లపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం అంతగా సుముఖంగా లేదనే సంకేతాలు స్పష్టంగా కనపడటంపై కూడా విమర్శలు వస్తున్నాయి. కుటుంబాలకు దూరంగా క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్న తమలాంటి కింది స్థాయి ఉద్యోగులపై ప్రభుత్వం చర్యల పేరు తో కొరడా ఝులిపిస్తోంది. అదే విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. ఉన్నతస్థాయి అధికారులు, ఐఏఎ స్‌లపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం జంకుతోంది.కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేసినప్పటి నుంచి అంటే.. ఏప్రిల్ 2015 నుంచి మేడిగడ్డ బ్యారేజీ ఏడవ బ్లాక్ కుంగిన వరకు.. అంటే 21.10.2023 వరకు ఈ ఆర్థిక, నీటిపారుదల రెండు శాఖలకు ప్రిన్సిపల్ సెక్రటరీలుగా పనిచేసినవారితోపాటు బాధ్యులైన వారి సబార్డినేట్స్‌పై చర్యలు తీసుకోవడానికి ఆలోచించాలంటూ స్పష్టంగా పేర్కొ న్నారు. ఇందుకు ప్రధాన కారణాలను తెలుపుతూ ప్రాజెక్టు విషయంలో వచ్చిన ప్రతిపాదనల లోటుపాట్లను చూడకుండా గుడ్డిగా ఆమోదించడం వలన వారిపై చర్యలు తీసుకో వడానికి ఆలోచించాలంటూ విజిలెన్స్ కమిషన్ స్పష్టంగా పేర్కొంది.

# శరవేగంగా సాగుతున్న ఖైరతాబాద్ గణనాధుడి పనులు

**హైదరాబాద్ :** గణేష్ ఉత్సవాలు సమీపిస్తుండటంతో భాగ్యనగరంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ఖైరతాబాద్ బడా గణేశుడు ఈసారి 'శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి'గా 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. విగ్రహ తయారీ పనులు వేగంగా జరుగుతున్నాయి. పర్యావరణ హితమైన మట్టి, సహజ రంగులతో విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. భారీ వర్షాల నుంచి రక్షణ కోసం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేశారు. ఆగస్టు 27న వినాయక చవితి జరగనుండగా, లక్షలాది మంది భక్తుల కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.గణేష్ ఉత్సవాలు దగ్గర పడుతుండటంతో.. భాగ్యనగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోంది. ఈ ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే ఖైరతాబాద్ బడా గణేశుడి విగ్రహ తయారీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం భక్తులకు స్వామివారు ' శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి 'గా దర్శనమివ్వనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ విగ్రహం 69 అడుగుల భారీ ఎత్తుతో రూపుదిద్దుకుంటుంది. ప్రస్తుతం మేకింగ్ పనులు జరుగుతున్నాయి. వీటి తర్వాత కలర్స్ విగ్రహానికి కలర్స్ వేయనున్నారు.ప్రతి సంవత్సరం వలే.. ఈ సారి కూడా మూడు నెలల ముందుగానే కర్రపూజతో విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిత్యం 50 మందికి పైగా



శిల్పులు, కళాకారులు అహర్నిశలు శ్రమిస్తూ.. ఈ భారీ విగ్రహానికి ప్రాణం పోస్తున్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, మట్టి, సహజ రంగులు, కర్ర వంటి పర్యావరణ హితమైన పదార్థాలతో విగ్రహాన్ని రూపొందిస్తున్నా రు. ఇది నిమజ్జనం సమయంలో పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా చూస్తుంది.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.. పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. వర్షం నుంచి విగ్రహాన్ని, పనిముట్లను రక్షించడానికి ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో గణపతిని రూపొందించడం ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేకత. ఈ సంవత్సరం 'శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి' అనే పేరులోనే ప్రపంచ శాంతి, సామూహిక శక్తి అనే సందేశం దానిలో దాగి ఉంది.సంవత్సరాల మాదిరిగానే.. ఈ ఏడాది కూడా లక్షలాది మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి దర్శనానికి తరలివచ్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని, భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని కమిటీ సభ్యులు, పోలీసులు ప్రణాళికలు రచిస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి, సురక్షితమైన దర్శనాన్ని కల్పించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.గణేష్ చతుర్థి రోజున విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం, అనంత చతుర్దశి నాడు నిమజ్జనం కోసం భారీ క్రేన్‌ల సహాయం తీసుకోనున్నారు. హుస్సేన్‌సాగర్‌లో సురక్షితమైన, పర్యావరణ హితమైన నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సంవత్సరం వినాయక చవితి ఆగస్టు 27వ తేదీన జరుపుకోనున్నారు. ఇంకా దాదాపు నెల రోజుల సమయం ఉంది. ఆగస్టు 20వ తేదీ నాటికి దాదాపు పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.

## అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నా. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై కమిటీ ఏర్పాటు!

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం... అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

## కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన పార్టీ

-మొదటిపేజీ తరువాయి

దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే స్థానిక రైతులే కాదు.. బీఆర్‌ఎస్ కూడా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.'అల్లుడి ఫార్మా కంపెనీ కోసం కొడంగల్ లో దళిత, గిరిజనుల భూములను కొల్లగొట్టే కుట్రలను మొదలుకుని, అనుముల బ్రదర్స్ కోసం ఫ్యూచర్ సిటీ పేరిట అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా.. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని ఫార్మా సిటీ భూముల వ్యవహారంలో మరోసారి తేలిపోయింది. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి, భూములను తిరిగి ఇప్పిస్తామని హామీఇచ్చి, వాటిని ఇతర అవసరాలకు రేవంత్ మళ్లించడం అత్యంత నీచమైన చర్య.అడుగడుగునా అన్నదాతలు మర్లపడుతున్నా, ఏకంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ కు మాత్రం బుద్ధిరావడం లేదు. ఫార్మా సిటీ రద్దైతే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దుచేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడం అటు ప్రజలనే కాదు, ఇటు న్యాయస్థానాలను కూడా మోసం చేయడమే. ఫార్మా సిటీ భూములను ఇతర అవసరాలకు మళ్లిస్తే, రైతులు తిరిగి భూములు పొందే హక్కును కూడా కాంగ్రెస్ కాలరాయడం క్షమించరాని నేరం. దోస్తులకు దోచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలతో తెరపైకి తెచ్చిన ఫ్యూచర్ సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే స్థానిక రైతులే కాదు.. బీఆర్‌ఎస్ కూడా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## తెలంగాణలో గొర్రెల కుంభకోణంపై ఈడీ సంచలన ప్రకటన

-మొదటిపేజీ తరువాయి

వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయి. మాజీ ఓఎస్‌డీ కల్యాణ్ ఇంట్లో సోదాలు చేశాం.200లకుపైగా బ్యాంక్ పాస్‌బుక్‌లు సీజ్ చేశాం. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌లోనూ ఈ బ్యాంక్ ఖాతాలను ఉపయోగించారు. 31సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులు సీజ్ చేశాం. ఏడు జిల్లాల్లో రూ.253.93కోట్ల అక్రమాలు జరిగినట్లు కాగ్ నివేదికలో ఉంది. 33 జిల్లాల్లో రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయి. లబ్ధిదారులకు వెళ్లాల్సిన నిధులను ప్రైవేట్ వ్యక్తులు తమ సొంతఖాతాల్లోకి మళ్లించారు'అని తెలిపింది.

# ఆ బ్యాగ్ లు నిషేధం

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే నగరంలో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనిలో భాగంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను నిషేధించేందుకు రెడీ అవుతున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో ఈ కార్యక్రమం మొదలు కానుంది. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు మినహాయింపులు ఉంటాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..హైదరాబాద్ వాసులకు జీహెచ్‌ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్టంగా అమలు చేస్తే ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది.దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం జీహెచ్‌ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది.హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. దీని కోసం 2007 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, ఇప్పటి వరకు అవి పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదు. గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. ఈసారి మాత్రం నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని భావిస్తోన్న అధికారులు.. ఇందుకోసం జీహెచ్‌ఎంసీ చట్టాన్ని మార్చేందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తారు. దీని ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు లేని నగరంగా మార్చాలని జీహెచ్‌ఎంసీ అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాన్ నిబంధనలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) వరకు అమలు చేయాలని యోచనలో ఉన్నారు. అయితే ముందుగా జీహెచ్‌ఎంసీ పరిధిలో.. ప్లాస్టిక్ బ్యాన్‌ను కఠినంగా అమలు చేయాలని భావిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టంలో మార్పులు చేయనున్నారు.అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు ఈ ప్లాస్టిక్ వినియోగ నిషేధం నుండి మినహాయింపులు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎగుమతి కోసం ప్రత్యేక ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ తయారు చేసేవారికి, పాలు, పాల ఉత్పత్తుల ప్యాకింగ్ కోసం వాడేది, సీల్డు చేసిన వస్తువుల ప్యాకేజీలు, నర్సరీల వంటి అవసరాలకు ప్లాస్టిక్ వినియోగాన్ని అనుమతించనున్నారు. హైదరాబాద్‌లో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి వస్తే నగరంలో చాలా సమస్యలు తగ్గుతాయని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా నాలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గి.. వరద సమస్యలు చాలా వరకు తగ్గుతాయని అంటున్నారు. అలానే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మినహాయింపులు ఉంటాయని కమిషనర్ తెలిపారు.


## సంపాదకీయం

# భక్తి కవిత్వానికి సజీవ రూపం

శ్రావణ శుక్ల నవమి... తెలుగు ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతిలో ఒక పవిత్రమైన గుర్తింపును కలిగిన రోజు. ఈ రోజు, తెలుగు సాహిత్యపు భక్తి కవిత్వానికి శ్రీరామరక్ష వలె నిలిచిన తరిగొండ వెంగమాంబ (20 ఏప్రిల్ 1730 – 21 ఆగష్టు 1817), శ్రావణ శుద్ధ నవమి వర్ధంతి సందర్భంగా, ఆమె సాహిత్య సేవను, ఆధ్యాత్మిక తపోబలాన్ని, సామాజిక ధైర్యాన్ని స్మరించుకోవడం అనివార్యం. ఆమె జీవిత ధారలు భక్తి, ధర్మం, సాహిత్యం అనే మూడు నదుల సంగమంగా కళకళ లాడింది. ఆమె తన రచనలతోనే కాదు, తన జీవన శైలితోనూ సమాజానికి ఒక మార్గదర్శిని అయ్యారు. 1730లో చిత్తూరు జిల్లాలోని తరిగొండ గ్రామంలో జన్మించిన వెంగమాంబ చిన్ననాటి నుంచే ఆధ్యాత్మికత పట్ల ఆకర్షణ కలిగి ఉండేవారు. సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినా, లౌకిక జీవితాన్ని విస్మరించి, పరమాత్మపై అఖండ నమ్మకంతో జీవించారు. బాల్యంలోనే వివాహం జరిగినప్పటికీ, ఆమె భర్తపై మమకారం కన్నా వేంకటేశ్వరుని మీదే ఆమె మనస్సు నిలిచింది. భర్త మృతి చెందిన తరువాత తన జీవితాన్ని పూర్తిగా స్వామివారి సేవకు అంకితం చేశారు. అప్పటి సమాజం ఆమె ధర్మ నిష్ఠ, దైవ సేవా ప్రవృత్తికి అడ్డంకులు సృష్టించినా, ఆమె నిబద్ధత పట్ల మాత్రం అడ్డంకి కలగ లేదు. సమాజపు విమర్శల మధ్య దైవాను బంధంతో ముందుకు సాగిన ఆమె జీవితం ఒక శక్తివంతమైన స్ఫూర్తి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారు ఆమె భక్తిని అంగీకరించి కలలో ప్రత్యక్షమై స్వయంగా తిరుమలకు రావాలని ఆదేశించినట్లు పురాణ కథనాలు పేర్కొంటాయి. స్వామివారి ఆజ్ఞను శిరసావహించి, ఆమె తిరుమల కొండపై అడుగుపెట్టి, స్వామి దర్శనానికై తన జీవితాన్ని అంకితం చేశారు. ఆలయ అధికారులు మొదట ఆమెకు నిరాకరించినా, ఆమె తపస్సుతో కూడిన భక్తి తేజం ముందు వారు మోకరిల్లారు. ఆలయ వెలుపల ఒక గుహలో నిరాడంబరంగా జీవిస్తూ, నిత్య సేవలు, అన్నదానాలు, సంగీత కీర్తనలతో తన జీవనాన్ని అంకితం చేసిన ఆమె, తిరుమల నిత్య వాసిగా మారారు. ఆమెపై శ్రీవారి అనుగ్రహం ఎంత దూరం వ్యాపించిందంటే, ఆలయంలో రాత్రివేళ ఏకాంతసేవ అనంతరం వెంగమాంబకు తాంబూల ప్రదానం చేసే సంప్రదాయం కూడా ఆవిర్భవించింది. ఇది నేటికీ కొనసాగుతున్న పూజానుష్ఠానం. వెంగమాంబ రచనలు భక్తి కవిత్వానికి గాఢతను, గాంభీర్యాన్ని చేకూర్చాయి. భగవద్భక్తి, శ్రీవారి వైభవం, ఆత్మవిశ్వాసం, నమ్మకం అనే భావాలన్నింటిని అత్యంత హృద్యంగా వ్యక్తీకరించిన ఆమె రచనలు ఆధ్యాత్మికతకు మాత్రమే కాకుండా, సాహిత్య చరిత్రకూ విలువైన సంపదగా నిలిచాయి. ఆమె రచనలలో యక్షగానాలు, ఆధ్యాత్మిక గేయాలు, పద్య కృతులు, పద్య కావ్యాలు, ద్విపద కావ్యాలు, తాత్విక కావ్యాలు వంటి వివిధ సాహితీ ప్రక్రియలు దర్శనమిస్తాయి. తాత్విక కావ్యాలలో రాజయోగా మృతసారం గొప్పగా పేరు పొందింది. నృసింహ విలాసము, విష్ణు పారిజాతము, చెంచు నాటకం, శ్రీ రుక్మిణీ నాటకం, బాలకృష్ణ నాటకం, జల క్రీడా విలాసం, ముక్తి కాంత విలాసం మొదలయిన యక్ష గానాలను అద్భుతంగా లిఖించారు. వాసిష్ఠ రామాయణం, రమా పరిణయం, ద్విపద భాగవతం వంటి కావ్యాలను దేశీ ఛందస్సు రూపమయిన 'ద్విపద'లో వ్రాశారు. 'శ్రీకృష్ణ మంజరి' స్తుతి కావ్యాన్ని 'భక్త సంజీవని' పత్రికలో 1929 జనవరిలో ముద్రించారు. నృసింహ శతకంలో 103 పద్యాలను . 'దరికొండ నృసింహ దయా పయోనిధీ' అనే మకుటంతో రాసారు. ఆమె రచనలు, ఆమె లోకోత్తర ఆధ్యాత్మిక భావావేశానికి ప్రత్యక్ష సాక్ష్యాలు. వెంగమాంబ రచనల శైలిలోని ప్రత్యేకత ఏమిటంటే, అవి శైలీ బద్ధంగా ప్రాసలతో, అలంకారాలతో నిండి ఉన్నప్పటికీ సామాన్య భక్తుడికి అర్థమయ్యేలా ఉంటాయి. ఆమె పద్యంలో ప్రవహించే అనుభూతి, వినిపించే సంగీతం వలె మధురంగా ఉండేది. అంతేకాక, ఆమె రచనల్లో భక్తి శృంగారంతో సమన్వయమై, భక్తుని భగవంతునిపై ప్రేమను, పరాకాష్ఠ లోని పూర్ణ సమర్పణను ఉదాత్తంగా ప్రతిబింబిస్తుంది. ఆమెపై సాంప్రదాయవాదుల విమర్శలు ఎదురైనా, ఆమె వాటిని ధైర్యంగా ఎదుర్కొని, తిరుపతి దేవస్థాన సంప్రదాయాలలో తాను ఏర్పరచిన ముద్రను శాశ్వతంగా నిలిపారు. తిరుమలలో ఆమె పేరు మీద ఏర్పాటు చేసిన వెంగమాంబ మఠం, ఆమెకు కలిగిన గౌరవానికి ప్రతీక. ప్రతి సంవత్సరం శ్రావణ శుక్ల నవమి రోజున తిరుమలలో ఆమెకు ఘనంగా నిర్వహించే వర్ధంతి ఉత్సవాలు, ఆమె సాహిత్య పట్ల, ఆధ్యాత్మికత పట్ల సమాజం కలిగిన గౌరవాన్ని ప్రతిబింబిస్తాయి. వెంగమాంబ జీవితం మనకు చెప్పే ముఖ్యమైన సందేశం ఏమిటంటే, ఒక మహిళకు సామాజిక ఆంక్షలు ఎంతెంత ఉన్నా, ఆత్మ బలంతో, దైవ నిష్ఠతో, సాహిత్య నైపుణ్యంతో ఆమె ఎలా శాశ్వత స్థానం సంపాదించగలదో ఆమె ఉదాహరణ. ఆమె జీవితం ఒక మార్గదర్శిని మాత్రమే కాకుండా, మన జీవన విధానంలో భక్తికి ప్రాధాన్యం కల్పించాలన్న బోధన. ఈ శ్రావణ శుక్ల నవమి సందర్భంగా తరిగొండ వెంగమాంబను స్మరించుకోవడం అంటే కేవలం ఒక మహనీయురాలిని గుర్తించడమే కాదుబీ ఆమె సాహిత్యాన్ని చదవడం, ఆధ్యాత్మిక భావనలను మన జీవనంలో అనుసరించడం, సమాజానికి ఏవిధంగా నిష్కామ సేవ చేయాలో గ్రహించడం. ఆమె వెలిగించిన భక్తి దీపం, తెలుగు భాషా పూజారులకు మార్గదర్శిగా శాశ్వతంగా వెలుగులీనుతూ ఉంటుంది.

# నటనకు భాష్యం చెప్పిన బళ్ళారి రాఘవ

తెలుగు నాటక రంగ చరిత్రతో మహా నటుడు బళ్ళారి రాఘవ కు విడదీయరాని బంధం సంబంధం అనుబంధం ఉన్నాయి. తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినమైన తెలుగు నాటక రంగ దినోత్సవ దినమే బళ్ళారి రాఘవ వర్ధంతి దినం కావడం యాదృచ్ఛికం. రాఘవ 1880 ఆగస్టు 2న అనంతపురం జిల్లా, తాడిపత్రిలో శేషమ్మ, నరసింహాచార్యులు అనే పుణ్య దంపతకులకు శ్రీ వైష్ణవ కుటుంబంలో జన్మించారు. వీరి ఇంటి పేరు తాడిపత్రి, కానీ బళ్లారిలో స్థిరనివాసం ఏర్పరచుకోవటం వలన బళ్ళారి రాఘవగా ప్రసిద్ధులయ్యారు. రాఘవకు తల్లిదండ్రులు పెట్టిన పేరు బసప్ప. వైష్ణవ మతాచారం ప్రకారం పేరు చివర ఆచార్యులుంటుంది. ఆయనను అందరూ ప్రేమగా రాఘవ అని పిలిచేవారు. అలా ఆయన కాలక్రమేణా బళ్ళారి రాఘవాచార్యులుగా ప్రఖ్యాతి గాంచారు. బళ్ళారి లో ప్రాథమిక మాధ్యమిక విద్య ను పూర్తిచేసి, మద్రాసులోని క్రిష్టియన్ కళాశాల నుండి పట్టభద్రులయ్యారు. తర్వాత న్యాయశాస్త్రాన్ని కూడా అభ్యసించారు. మద్రాసులోనే న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. అచిరకాలంలో నేక్రిమినల్ లాయర్ గా పేరు ప్రఖ్యాతులు, విశేష ధనాన్ని కూడా ఆర్జించారు. ఆ రోజుల్లో ఉన్న ఆంగ్ల ప్రభుత్వం, వీరి ప్రజ్ఞా పాటవాలను గుర్తించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించటమే కాకుండా 'రావు బహదూర్' అనే బిరుదుతో సత్కరించారు. చిన్నతనం నుండి నటన పట్ల అభిరుచి కలిగి, తన పన్నెండవ ఏటనుండే నటనను ప్రారంభించారు. చిన్నతనంలోనే, బళ్లారిలో వీరు షేక్స్పియర్ అనే సంస్థను స్థాపించి, ఆంగ్ల నాటక ప్రదర్శనలను జనరంజకంగా ప్రదర్శించారు. ఆ రోజుల్లో శ్రీ కోలాచలం శ్రీనివాసరావు గారికి బళ్లారిలో 'సుమనోరమ'అనే నాటక సంస్థ ఉండేది. మొదట్లో, శ్రీ రాఘవ ఆ సంస్థలోనే నాటక ప్రదర్శనలు ఇచ్చేవారు. ఆ సంస్థ తరపున రాఘవ నటించిన మొదటి నాటకం "సునందినీ పరిణయం" దానిలో రాఘవది 70 ఏళ్ల వృద్ధుని పాత్ర. అప్పటికి రాఘవ వయస్సు 27 ఏళ్లు మాత్రమే. ఆ ముదుసలి పాత్రలో చక్కగా నటించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు హరిశ్చంద్ర, బృహన్నల, పాదుకా పట్టాభిషేకం, సావిత్రి, రామరాజు చరిత్ర, రామదాసు, తప్పెవరిదీ?, సరిపడని సంగతులు మొదలైన వీరి నాటకాలను ప్రజలు ఇష్టపడి చూసేవారు. ప్రతినాయక పాత్రలైన హిరణ్యకశిప, దుర్యోధన, మాయలఫకీర్ మున్నగు పాత్రలను అత్యద్భుతంగా పోషించేవారు. నవరసాలనూ ఒకేసారి ముఖంలో చూపించగల దిట్టగా పేరొందారు. ఒకసారి దర్శకుడు పి. పుల్లయ్య చదువుకుంటున్న రోజుల్లో మద్రాసులో ఓ లండన్ థియేటర్ వారితో కలసి రాఘవ గారు




షేక్స్పియర్ డ్రామాలో నటించారట. అప్పటికి విద్యార్థిగా ఉన్న పుల్లయ్య ఆ నాటకాన్ని చూసారట. సగం నాటకం పూర్తికాగానే గ్రీన్ రూంలోకి వెళ్లి, తనను తాను పరిచయం చేసుకొని, ఈ నాటకం నిండా బ్రిటిష్ నటుల హవాయే కనిపిస్తోంది , మీ పాత్ర తేలిపోతోందేమిటి?' అని రాఘవ గారిని అడిగారట. అప్పుడు రాఘవ గారు ' ఆఖరి సీన్ చూసి అప్పుడు రా!' అన్నారట. చివరి సీన్ పూర్తయింది. తెరపడింది. పుల్లయ్య గారు నేరుగా పోయి రాఘవాచార్యుల వారి పాదాలకు నమస్కరించారట!

నాటకంకు వినోదమే ప్రధాన లక్ష్యం కాకూడదని, సంఘ దురాచారాలు, సంఘ సంస్కరణలను ప్రజలకు తెలియచేయటానికి, సామాజిక చైతన్యానికి ఉపయోగపడే ఒక గొప్ప ప్రక్రియగా నాటకాలను ప్రదర్శించాలని ఆయన చెపుతుండేవారు. శ్రీ లంక, ఇంగ్లాండ్, ఫ్రాన్సు, జర్మనీ, స్విట్జర్ లాండ్ లాంటి పలు విదేశాలను దర్శించి ఆయా దేశాల్లో భారతీయ రంగస్థల వైభవాన్ని గురించి పెక్కు ప్రసంగాలను చేసారు. 1928లో రాఘవ గారి ఇంగ్లాండ్ పర్యటనలో ఆయనకు జార్జిబెర్నార్డ్ షాతో పరిచయమైంది. రాఘవ ప్రతిభను కొనియాడుతూ బెర్నార్డ్ షా అన్న మాటలు, "మీరు భారత దేశంలో పుట్టారు, ఇంగ్లాండు లో పుట్టివుంటే షేక్స్ పియర్ అంత గొప్ప కీర్తిని పొందేవారు" అని ప్రశంసించారట. 1919లో బెంగుళూరులో రాఘవ నటించిన 'పఠాన్ రుస్తుం' నాటకాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ చూసి తన్మయత్వం చెంది, రాఘవ నటనా ప్రతిభను కొనియాడారు. 1927లో జ మహాత్మా గాంధీ... రాఘవ నటించిన నాటకాన్ని చూసి, ఆనందాన్ని పట్టలేక 'రాఘవ మహరాజ్ కి జై' అని పొగిరారట. బళ్ళారి రాఘవ నటుడిగా తెలుగులో ఎంత ఖ్యాతి గడించారో, కన్నడంలో కూడా అంత ప్రఖ్యాతిని గడించారు. రాఘవ నటించిన ఇంగ్లీషు నాటకాలను చూసినవారు ఆయన తెలుగు నటుడంటే ఎవరూ నమ్మలేరు. భాషలపై, భావ ప్రకటనలపై, హావభావాలలో ఆయనకున్న పట్టు అటువంటిది. ఆ రోజుల్లో స్త్రీలు రంగస్థల ప్రదర్శనలు ఇవ్వటానికి జంకేవారు. కారణాలు అనేకం ఉన్నాయి. వీరు స్త్రీలను రంగస్థలంపైన అభినయించటానికి ప్రోత్సహించారు. కొప్పరపు సరోజినీ, కొమ్మూరి పద్మావతి, కాకినాడ అన్నపూర్ణ లాంటి పలువురు స్త్రీ ప్రముఖులను రంగస్థలానికి పరిచయం చేసిన ఘనత బళ్ళారికే దక్కింది.

బళ్ళారి చేత పరిచయం చేయబడిన కే. యస్. వాసుదేవరావు, బసవరాజు అప్పారావు, బందా కనకలింగేశ్వర రావు లాంటి గొప్ప వారు ప్రఖ్యాత నటులుగా పేరు తెచ్చుకున్నారు. 1936 లో శ్రీ హెచ్. యమ్. రెడ్డి గారి దర్శకత్వంలో వచ్చిన 'ద్రౌపదీ మాన సంరక్షణం' అనే సినిమాలో దుర్యోధన పాత్రను పోషించారు. ఆ పాత్రను అద్భుతంగా పోషించి ప్రజా బాహుళ్యంలో ఖ్యాతి గడించు కున్నారు. రైతుబిడ్డ, చండిక మొదలైన కొన్ని సాంఘీక చిత్రాలలో కూడా నటించారు. తరువాత కాలంలో మాస్టర్ తారానాథ్ అనే ఆధ్యాత్మిక గురువు ప్రభావం చేత, తుంగభద్రా నదీ తీరంలో తారానాథ్ గారు నిర్మించిన ఒక ఆశ్రమానికి భూరిగా విరాళం ఇవ్వటమే కాకుండా, ఆయన శిష్యరికంలో, ఆధ్యాత్మిక జీవనం సాగించారు. మహాకవి శ్రీశ్రీకి బళ్లారిలో సాన్నిహిత్యం ఉండేది. రాఘవ చివరి రోజుల్లో అనారోగ్యం చేత చిక్కి శల్యమై పోయారు. ఆయనను కలిసి, పరామర్శించ టానికి ప్రత్యేకంగా శ్రీశ్రీ బళ్ళారి వెళ్ళారు. ఆ సమయంలో, రాఘవ శ్రీశ్రీని, "ఇంత దూరం వచ్చారు కదా! హంపీ శిధిలాలు కూడా చూసిపోవచ్చు కదా!"అని అన్నారట. అందుకు శ్రీశ్రీ. మిమల్ని చూశాం కదా! ఇంక వాటిని ప్రత్యేకంగా చూడనవసరం లేదు అంటే వారు కడుపుబ్బ నవ్వు కున్నారట. రాఘవ సేవలకు గుర్తింపుగా ఆంధ్ర కళాప్రపూర్ణ బిరుదుతో ప్రజలు, సంస్థలు ఆయనను సత్క రించాయి. బళ్లారి రాఘవ జీవిత చరమాంకం వరకూ నటించి, అనారోగ్య కారణాలతో 1946 ఏప్రిల్ 16న తెలుగు కళామతల్లి ఒడిలో శాశ్వత నిద్రలోకి జారు కున్నారు.

# జాతీయ పతాక రూపకర్త

భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమా ధికారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. స్వాతంత్ర్య సమరయోధునిగా, వ్యవసాయ, భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యాటకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెంకయ్యను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సందర్భం అనివార్యం. 1878 ఆగస్టు 2న కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లెలో, జన్మించిన వెంకయ్య, భట్లపెనుమర్రిలో విద్యాభ్యాసం ముగించుకొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు. మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచేసారు. అతని జ్ఞాన దాహం అంతులేనికి. శ్రీలంక వెళ్ళి కొలంబోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహోర్ లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సంస్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడే వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు. 1899 – 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరేకంగా, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశకులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పన గురించి చర్చలు జరిపారి. 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు.

1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతో జాతీయ పుస్తక రచన గావించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యనిర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్ బి.ఎన్.శర్మ ఉత్తేజకరమైన పీఠిక రాశారు. 1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్న చిహ్నముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంకయ్యను ఆ సమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని కోరారు. మహాత్ముడు సూచించిన ప్రకారంగానే, ఒక జెండాను సమకూర్చాడు వెంకయ్య.



అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన, తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు. "మడత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది.

1947, జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం. పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హోమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయన బెంగుళూరు, మద్రాసు లలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారిలో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు. 1906 నుండి 1922 వరకు జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాసముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగించారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు.

అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయ స్థితిలో ముగిసింది. 1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపి వేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు ' త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు. అంతిమదశలో విజయవాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు మున్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు. ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964 లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహావిష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.

# కళాకారుల నృత్యాల మధ్య.. ఫలహార బండి ఊరేగింపు




ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఆగస్టు 01 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా జరిగింది. మహంకాళి బోనాలను పురస్కరించుకొని గురువారం ఉప్పల్ లో ఎంపీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజయవాడ నుండి వచ్చిన కళాకారులు పలు దేవతా మూర్తుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఇదే కాకుండా కాశీ నుండి వచ్చిన అఘోరాలతో ప్రత్యేక సందడి నెలకొంది.ఫలహారం బండి ఊరేగింపు, దేవతామూర్తుల వేషాధారణతో కళాకారుల ప్రదర్శనలతో ఉప్పల్ లోని వీధులు,ప్రధాన రహదారులపై సందడి వాతావరణం ఏర్పడింది.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమెన్స్ వింగ్ ఉప్పల్ సెక్రటరీగా బి.శోభారాణి నియామకం



**ఉప్పల్,ఆగస్టు01(సూర్యరేఖ)** తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమెన్స్ వింగ్ ఉప్పల్ సెక్రటరీగా బి.శోభారాణిని నియమించినట్టు సంస్థ చైర్మన్ మాధవ్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఉమెన్స్ ఉప్పల్ సెక్రెటరీ బి. శోభారాణి మాట్లాడుతూ...నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్,నా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని బాధితులకు అండగా నిలిచి,న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందిస్తామని స్పష్టం చేశారు.నా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుందని వారు అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన శోభారాణికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బెల్లంపల్లి శాంతిఖని,భూగర్భగని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటియూసీ రెండు బ్రాంచ్,ల ఇంచార్జ్ చిప్ప నరసయ్య,కార్యదర్శి గని ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతిగౌడ్,లు



**బెల్లంపల్లి,ఆగస్టు01(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో ని శాంతిఖని భూగర్భగని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియూసీ రెండు బ్రాంచ్,ల ఇంచార్జ్ చిప్ప నరసయ్య,బెల్లంపల్లి బ్రాంచ్ సహాయ కార్యదర్శి గని ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతిగౌడ్,లు కోరారు.ఈ మేరకు శుక్రవారం గని ఆవరణలో అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి మంతెన రమేష్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హాకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు.2024-25 సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా తక్షణమే 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. సొంత ఇంటి పథకాన్ని అమలు చేసి 300 గజాల స్థలాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు.పెర్క్స్ పై ఇన్ కంటాక్స్ యాజమాన్యమే కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.మెడికల్ చార్జీల పేరిట కార్మికుల నుంచి వసూలు చేసిన నగదు తిరిగి చెల్లించాలని కోరారు.ఆర్కే ఓసిపి ఫేస్2 పనులు పూర్తి చేసి ఓసిని వెంటనే ప్రారంభించాలని వెల్లడించారు.సిసిఆర్ఎస్ ద్వారా రిటైర్డ్ కార్మికులకు ఇచ్చే ఆసుపత్రి ట్రీట్మెంట్ చార్జీలు వసూలు చేయకూడదని కోరారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మందమర్రిలోని గనులు, డిపార్ట్మెంట్లలో ఖాళీగా ఉన్న సూపర్వైజర్,టెండాల్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి హైపవర్ వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికులకు నాణ్యమైన బూట్లు,బాటా కంపెనీ చేతి బ్లౌజులు ఇవ్వాలన్నారు.కాసిపేట 1,2 గనులు శాంతిఖని గని,డిపార్ట్మెంట్ కార్మికులకు పీఎంఈ, ట్రీట్మెంట్ బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలోనే వైద్యం చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిఖని గని కార్మికులకు రెస్ట్ హాలు,లాకర్ బాక్స్,ల సౌకర్యం కల్పించాలన్నారు.గనికి మ్యాన్ వైండింగ్, ఎయిర్ షాఫ్ట్ కు జనరేటర్ సౌకర్యం కల్పించాలని కోరారు.మహిళా ఉద్యోగులకు అటాచ్ వాచ్ రూమ్ నిర్మించాలని కోరారు.ఐఈడి ప్రకారం గనిలో టెక్నీషియన్,లను ఇవ్వాలన్నారు. అనంతరం గని మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ బొంకూరి రామచందర్,నాయకులు స్వామిదాసు,పొట్ట రాజలింగు,మిట్టపల్లి రమేష్,మంతెన భాస్కర్, చదువుల శ్రీనివాస్,రత్నం ప్రవీణ్ మహంకాళి సంతోష్,దుర్గం రాజేష్,సిహెచ్ సారయ్య,బి. రామకృష్ణ,పోగల రాజయ్య,ఎస్.శ్రావన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిసిలపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ధర్నా..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు01(సూర్యరేఖ)** అధికారం కోసం కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బిసిలకు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ప్రాంతంలోని ధర్నా చౌక్ వద్ద 2వ తేదీ ధర్నా నిర్వహించడం జరుగుతోందని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ బండారి రాధిక ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ....కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ బిసిలపై కపట నాటకంతో బిసిలకు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి ప్రజలకు వివరించుతూ చైతన్య పరచడానికి దర్నాయని,ధర్నా జయప్రదం చేయుటకు బీజేపీ,బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు భారీగా తరలిరావాలని బండారి రాధిక పిలుపునిచ్చారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కును పంపిణీ..

ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,ఆగస్టు 01(సూర్యరేఖ)** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో హబ్సిగూడ డివిజన్ వాసవినగర్ స్ట్రీట్ నెంబర్ -5 కు చెందిన భాస్కర్, కవితకు ఆస్పత్రి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిది ద్వారా రూ 60వేలు మంజూరయ్యాయి. మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ శుక్రవారం భాస్కర్ కు అందజేశారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ...మాకు సహాయం చేసిన పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేవెళ్లి కిషోర్ లకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరంగా మారిందని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సకాలంలో చెక్కులు అందజేస్తున్న ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# హబ్సిగూడ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన




పలు రకాల విజ్ఞాన నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులు..

**ఉప్పల్,ఆగస్టు 01(సూర్యరేఖ)** హబ్సిగూడలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన శుక్రవారం ప్రారంభమైంది.ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల విజ్ఞాన నమూనాలను ప్రదర్శించారు.వీటిని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తిలకించారు. విజ్ఞానాన్ని పంచే విధంగా విభిన్నమైన ఆకృతులను తయారు చేసి విద్యార్థులు అబ్బురపరిచారు. మ్యాచ్,సోషల్ ఇంగ్లీష్ సైన్స్ తదితర అంశాల్లో నమూనాలను రూపొందించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ త్రిసా ఉపాధ్యాయులు పల్లవి శ్రీవాణి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# "బస్తీ బాట"తో మల్లాపూర్ లో సమస్యలకు చెక్





**నెమలి అనిల్ కుమార్**

**భవానినగర్ లో రెండేళ్లుగా ఆలస్యమైన**

**బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం..**

**బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న**

**విద్యుత్ స్థంబాలు తొలగింపు..**

**ఉప్పల్,ఆగస్టు 01(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ భవానినగర్ కాలనీలో కొద్దిరోజుల క్రితం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా తన దృష్టికి వచ్చిన సమస్యలో ప్రధానసమస్యగా కాలనీ కమాన్ వద్ద రెండేళ్ల ముందు శంకుస్థాపన చేసిన బాక్స్ డ్రైన్ పనులు ఇంకా మొదలుకాకపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడ్తున్న విషయాన్ని ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.తద్వారా కార్యనిర్వాహక ఇంజనీర్ నాగేంద ర్ ని జులై16న నెమలి అనిల్ కుమార్ బృందం కలిసి వినతి పత్రాన్ని అందచేసిన విషయం తెలిసిందే..వెంటనే స్పందించిన అధికారులు శుక్రవారం బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించి పనులను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లా పూర్ ఎలక్ట్రికల్ నాగరాజ్,భవానినగర్ కాలనీ అడ్వైసర్ శ్రీమన్నారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ నాయకులు నెమలి సురేష్,సురేష్ గౌడ్ పైళ్ల శ్రీనివాస్ సురేష్ పవన్ రంజిత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ, ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా





**రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ఎస్ఎస్ ప్రభాకర్ పిలుపు**

**ఉప్పల్,ఆగస్టు 01(సూర్యరేఖ)** ఓబీసీ మోర్చా-తెలంగాణ ఆధ్వర్యంలో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పిలుపునిచ్చారు.కామారెడ్డి డిక్లరేషన్ - బీసీలపై కాంగ్రెస్ కపటనాటకం..రేపు జరుగనున్న ధర్నా కార్యక్రమం సన్నాహక సమావేశం శుక్రవారం మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ పరిధిలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వి ఎస్ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్లో పూర్తి 42 శాతం బీసీలకే చెందాలని,బీసీ జాబితాలో ఉన్న 10 ముస్లిం రిజర్వేషన్ తొలగించాలని,బీసీ సంఘాల తో బాటు ప్రతి మండలం/డివిజన్ నుండి 25 సంఖ్యకు తగ్గకుండా బిజెపి కార్యకర్తలు తరలివచ్చి ధర్నా విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు వేముల కొండ సోమశేఖర్ గౌడ్ పూసల బ్రహ్మాచారి మహంకాళి లక్ష్మణ్,అంబటి వెంకటాచాలం బొమ్మ గాని రఘుపతిగౌడ్,మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు తాళ్ల బాలకృష్ణ,అంజయ్య పటేల్ బొల్లం చంద్ర మౌళి పాదం వెంకటేష్ వేముల తిరుపతయ్య అల్కాపురి సురేష్,ఆనంద్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్,నాదం పుష్పాల వెంకటేష్,సంఘీ స్వామి యాదవ్ నాదం రామ్ ప్రదీప్,బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్ లకు చెందిన బీసీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 40 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్.**



**కామారెడ్డి,ఆగస్టు01(సూర్యరేఖ)** శుక్రవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు. ముందుగా సదరం బిల్డింగ్ ను సందర్శించి ఈ బిల్డింగ్ రిపేరింగ్ పనులు పరిశీలించి సౌకర్యవంతంగా ఉండేలా మరియు సుందరంగా కనబడేలా మరమ్మతులు చేయించాలని, అదేవిధంగా సదరం వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు,విద్యుత్ లైట్లు,ఫ్యాన్లు,ఫర్నిచర్ తదితర అన్ని సమకూర్చుకోవాలని ఆస్పత్రి సూపరింటిండెంట్ సూచించారు.మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షల నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంను సందర్శించి శిబిరంలో మహిళకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి అందరూ కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని చూచించారు.ఇట్టి ఆరోగ్య శిబిరంలో 86 మంది మహిళలకు వైద్య మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మధ్య వయసులో అనేక కారణాల వలన మనుషులకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంటదని,అలాంటి వ్యాధులను ముందే గుర్తించి చికిత్స చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు, కాబట్టి 40 సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు.ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్,జనరల్ సర్జన్ (శస్త్రచికిత్సా నిపుణులు), ఆర్థోపెడిక్ (ఎముకల వైద్య నిపుణులు),ఆప్తాల్మిక్ ( కంటి వైద్య నిపుణులు),ఈ.ఎన్.టి.(చెవి,ముక్కు గొంతు వైద్య నిపుణులు) గైనిక్ విభాగము (స్త్రీ వైద్య నిపుణులు)తదితర విభాగాల వైద్య నిపుణులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.చికిత్సలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్,అడిషనల్ డి.ఎం.ఈ.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్,కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ఆర్.ఎం.ఓ.లు, వైద్యులు,నర్సింగ్ సూపరింటెండెంట్, నర్సింగ్ సిబ్బంది,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం..



**నిజాంపేట,ఆగస్టు01(సూర్యరేఖ)** గ్రామ శివారులో గల చిరుక వాగు వద్ద శుక్రవారం ఉదయం బొలేరో కోళ్ల వ్యాన్ కు సంబంధించి వాహనం వెనుక టైరు పేలడంతో అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొనడం జరిగింది.ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదు.కల్వర్టు ఇరుకుగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ రోడ్డు ప్రమాదంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ప్రాణాలు పోతున్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం పట్టించకపోవడం దారుణం అన్నారు.ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా కల్వర్టు పనులను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుచున్నాను.

## మద్యం దుకాణాల పెంపు ఆలోచనను వెంటనే వెనక్కి తీసుకోవాలి..

**మద్యం దుకాణాల పెంపుతో గ్రామాల్లో పెరుగనున్న అరాచకాలు..**

**ఏఐఎఫ్ డిడబ్ల్యూ (అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య)జిల్లా కార్యదర్శి దుర్గంలక్ష్మి**




**బెల్లంపల్లి,ఆగస్టు01 (సూర్యరేఖ)** ఏంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఏ ఎఫ్ డిడబ్ల్యూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దుర్గంలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనే నిర్ణయాలతో గ్రామాల్లో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనందని ఒక వైపు మద్యం,ఉచ్చులో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుంటే వారి భవిష్యత్తును మరింత అంధకారంగా చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్నటువంటి మద్యం దుకాణాల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి,కెసిఆర్ తీసుకొచ్చిన మద్యం దుకాణాలను మొత్తం ఎత్తివేస్తామని,బూటకపు హామీలు ఇచ్చి నేడు వాటిని విస్మరిస్తూ రెండు వేల మద్యం షాపులు 500 బార్లకు కొత్త అనుమతులు ఇవ్వడానికి సిద్ధపడడం అనేది చాలా సిగ్గుచేటు అన్నారు.గ్రామాల్లో మద్యం షాపులు పెట్టడం మూలంగా కుటుంబాల్లో కలహాలు మొదలై బంధాలు విచ్ఛిన్నమవుతాయని,ముఖ్యంగా మహిళల పైన దాడులు హింస పెరిగే అవకాశం ఉందని విద్యార్థులు, యువత ఆరోగ్యాలు నాశనం అవుతాయని,వారి ఉజ్వల భవిష్యత్తు విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సింది పోయి,తాగుబోతులుగా చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందని,మద్యం దుకాణాలు వద్దు ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని మహిళలకు భద్రత కల్పించాలని మా ఊర్లో నువ్వు మధ్యమనే మాయా లోకంలోకి లాగొద్దని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున మహిళలను సేకరించి ఆందోళనలకు సిద్ధమవుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## విజేతలుగా నిలిచిన గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల విద్యార్థులు..



**శివంపేట,ఆగస్టు01(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లాలోని సుల్తాన్ పూర్ లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వవిద్యాలయం గల ఫార్మసీ కళాశాలలో నందు కురాంటిస్-2025 ఫెస్ట్ లో భాగంగా నిర్వహించిన డిబేట్ కార్యక్రమంలో శివంపేట మండలంలోని కొత్తపేట శివారులోని గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు డెబిట్ కార్యక్రమంలో పాల్గొని విజేతలుగా నిలిచారు.పాకనాటి నిహారిక,పేరిశెట్టి శ్రీదేవి,ఎన్నారం సునీల్ కుమార్ తోగిట కళ్యాణ్ రామ్ గెలుపొంది ప్రథమ బహుమతి అందిన వారిలో ఉన్నారు.ఫెస్ట్ లో భాగంగా నిర్వహించిన ఈ పోస్టర్ కార్యక్రమంలో మహేకే యాస్మిన్,సుఫియా ప్రథమ బహుమతి పొందారు వీటితోపాటుగా నిర్వహించిన ఓరల్ ప్రజెంటేషన్ లో మహమ్మద్ అలీ ఖాన్,సారా బేగం కూడా ప్రథమ బహుమతి పొంది విజేతలుగా నిలిచారు.సుల్తాన్పూర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సునీత రెడ్డి విజేతలుగా నిలిచిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. వీరిని గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా అభినందించి వీరికి సహకరించిన కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ షేక్ రెహానా పర్వీన్ అభినందించారు. విద్యార్థులు ప్రశంసించి ఇలాంటి విజయాలు ఎన్నో సాధించి ఉన్నంత స్థానాలను పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

# రైతుల ఆవిష్కరణలను బలమైన మేధో సంపత్తి హక్కులతో కాపాడుకోవాలి




**ఉద్యానవన రంగంలో ఐ పి ఆర్ అవగాహనపై జాతీయ వర్క్‌షాప్..**
**శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి**




**రాజేంద్రనగర్,ఆగస్టు 01(సూర్యరేఖ)** రైతుల ఆవిష్కరణలను బలమైన మేధో సంపత్తి హక్కులతో కాపాడుకోవాల్సిన అవసరం ఉందని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ (టిజిసిఓఎస్టి),తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఐపిఆర్ విభాగం సంయుక్తంగా "ఉద్యాన రంగంలో ఆవిష్కరణలు,మేదో సంపత్తి హక్కులపై నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌కు వైస్ ఛాన్సలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లోని కాలేజ్ ఆఫ్ హార్టికల్చ ర్‌లో ఈ వర్క్‌షాప్ జరిగింది.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి మాట్లాడుతూ రైతు ఆధారిత, సంస్థల ఆధారిత ఆవిష్కరణలను రక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.నెలకు కనీసం ఒక పేటెంట్ దాఖలు చేయాలని విశ్వవిద్యాలయం లక్ష్యంగా పెట్టుకు న్నట్లు ఆయన విశ్వవిద్యాలయ అధ్యాపకులు విద్యార్థులను కోరారు.భారత ప్రభుత్వ పర్యావరణం అడవులు సైన్స్ టెక్నాలజీ విభాగం తెలంగాణ ప్రభుత్వ సైన్స్ టెక్నాలజీ విభాగం ఆర్థికంగా మద్దతు ఇస్తున్నాయి. వర్సిటీ ఆధ్వర్యంలో బాలానగర్ సీతాఫలం ఆర్మూర్ పసుపు భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ జరుగుతుందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్‌దండ రాజిరెడ్డి తెలిపారు "ఉద్యాన పురోగతి నైతిక రక్షణ లో మేధో సంపత్తి హక్కులు ప్రధానపాత్ర వహిస్తాయి" అని డాక్టర్ రెడ్డి పేర్కొన్నారు. సైన్స్,చట్టం,సమాజ జ్ఞానాన్ని అనుసంధానించ దానికి పేటెంట్లని మరింతగా ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలోని పరిశోధకులు, విద్యార్థుల పేటెంట్-యోగ్యమైన ఆవిష్కరణలకు ఆర్థిక సహాయాన్ని వర్సిటీ అందిస్తుందని ప్రకటించారు. ఆవిష్కరణలను రక్షించడం,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది. దీనివల్ల రైతులకు సాధికారత లభిస్తుందని' అని డాక్టర్ రాజిరెడ్డి అన్నారు.ఐపీ రిజల్యూట్ గ్రూప్ లీగల్, ఐపీఆర్ హెడ్ శుభజిత్ సాహా పేటెంట్లు, భౌగోళిక సూచికలు,ఉద్యాన రంగంలో వాటి ప్రయోజనాలపై జాతీయ సదస్సులో కీలకోపన్యా సం చేశారు. భారతదేశంలో విజయవంతమైన భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ పంటలు,ఉత్పత్తుల కేస్ స్టడీలను ఆయన వివరించారు.మేదో మదన ఆధారిత రక్షణ విధానాలు,గ్రామీణ ఆర్థిక అభ్యు న్నతి జీవవైవిధ్య పరిరక్షణ,సాంప్రదాయ పంటలకు బ్రాండ్ గుర్తింపుకు ఎలా దోహదపడతాయో వివరించారు. ఉద్యాన పంటల భౌగోళిక గుర్తింపుకు ఉపయోగపడే భౌతిక-రసాయన లక్షణాలు సాంస్కృతిక కథనాలను సంకలనం చేయడంలో వర్సిటీ పాత్రను ఆయన ప్రశంసించారు. జిఐ-ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులు ఇతర ఉత్పత్తుల కంటే కంటే 10%-%15 శాతం ప్రీమియం ధర పొందుతున్నాయని సాహా పేర్కొన్నారు.వర్సిటీ డీన్ డాక్టర్ జె.చీనా మాట్లాడుతూ...శాస్త్రీయ పరిశోధనను మరింత ప్రోత్సహించడానికి "ఒక శాస్త్రవేత్త, సంవత్సరానికి ఒక పేటెంట్" సూత్రాన్ని అమలు చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో మేధా సంపత్తి హక్కులపై ప్రతి వ్యక్తి సంపూర్ణ అవగా హన కలిగి ఉన్నప్పుడే మేలు జరుగుతుందని వర్సిటీ రిజిస్టార్ డాక్టర్ ఏ.భగవాన్ పేర్కొన్నారు జాతీయ సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యాన వారసత్వం సాంప్రదాయ ఉద్యాన పద్ధతులు చట్టబద్ధంగా గుర్తింపు పొందేందుకు మేధసంపత్తి హక్కులను అన్వయించేందుకు వర్సిటీ కృషి చేస్తుందని తెలిపారు."త్వరలో,మేము తగిన ఐపీఎల్ ఫ్రేమ్‌వర్క్‌ల క్రింద తెలంగాణలోని అన్ని రైతుల రకాలు ప్రత్యేకమైన ఉద్యానవన పద్ధతులను రక్షిస్తామని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ లోని ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రశాంత్ మాట్లాడారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ అశ్విన్, డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ మమత నిరోషా డాక్టర్ జన్ని, డాక్టర్ లావణ్య ప్రొఫెసర్లు,పరిశోధన విద్యార్థులు, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.

## "55వ స్నాతకోత్సవానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ముస్తాబు"




**ఉపకులపతి అల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్,ఆగస్టు01(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55వ స్నాతకోత్సవాన్ని ఆగస్టు 2వ తేదీ(శనివారం) నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రకటించారు. విశ్వవిద్యాలయ కులపతి,రాష్ట్ర గవర్నర్ శ్రీజిష్ణుదేవ్ వర్మ అధ్యక్షత వహించే ఈ స్నాతకోత్సవానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్(ఐసిఏ ఆర్)నూతన డైరెక్టర్ జనరల్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (డిఎఆర్ ఇ)కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ ముఖ్యఅతిథిగా హాజరై స్నాతకోత్సవం ప్రసంగం చేయనున్నారని అల్దాస్ జానయ్య వివరించారు. 2021- 22 సంవత్సరాల మధ్య విద్యనభ్యసించిన సుమారు 830 మంది విద్యార్థులకు పట్టాలు అందజేయనున్నట్లు జానయ్య తెలిపారు.ఇందులో 690 మంది యూజీ,54 మంది,పీజీ,పీ.హెచ్ డి విద్యార్థులు న్నారని పేర్కొన్నారు.సుమారు 30 మందికి బంగారు పతకాలు అందచేయనున్నట్లు తెలిపా రు.ఈ స్నాతకోత్సవం విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,బంధువులకి ఒక మధుర జ్ఞాపకం అని జానయ్య అభివర్ణించారు. 1966లో వ్యవసాయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం జరిగిందని దానికి మాజీ వ్యవసాయశాఖ మంత్రి సి .సుబ్రహ్మణ్యం హాజరయ్యారని తెలిపారు. ఆనాటి నుంచి ఇందిరాగాంధీ పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి మాజీ ప్రధానమంత్రులు మర్రి చెన్నారెడ్డి,జలగం వెంగళరావు,డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి వంటి మాజీ ముఖ్యమంత్రులు డాక్టర్ ఎంఎస్. స్వామినాథన్ డాక్టర్ వర్గీస్ కురియన్ అబిద్ హుస్సేన్,ఆర్ఎస్ పరోడా మాంటెక్ సింగ్ అహ్లువాలియా, రమేష్ చంద్ ప్రస్తుత ఎస్.బి.ఐ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి వంటి ఎందరో ప్రముఖులు వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవాలకి హాజరయ్యారని జానయ్య వివరించారు.తాను బాధ్యతలు చేపట్టే నాటికి నాలుగు స్నాతకోత్సవాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.వాటిలో రేపొకటి నిర్వహిస్తున్నామన్నారు.రానున్న నవంబర్ లో 56,57 స్నాతకోత్సవాల్ని సంయుక్తంగా నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జానయ్య తెలిపారు.ఆ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ ను ఆహ్వానించనున్నామనీ,ఈ సందర్భంగా భారీ కిసాన్ మేళాని నిర్వహించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు.నాల్గవ పెండింగ్ స్నాతకోత్సవం 2026 మార్చ్,ఏప్రియల్ లో నిర్వహిస్తామని జానయ్య తెలిపారు.1966 నుంచి 2014 వరకు 32 వేల మంది యూజీ,15 వేలమంది పీజీ,9 వేల మంది పీ.హెచ్ డి వ్యవసాయం దాని అనుబంధ రంగాల కోర్సుల్లో పట్టాలు పొందారని జానయ్య తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో 7 వ్యవసాయ కళాశాలలు,1 కమ్యూనిటీ సైన్స్ కళాశాల,రెండు వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు,9 పాలిటెక్నిక్,లు,15 పరిశోధన స్థానాలు ఉన్నాయన్నారు.అలాగే డాట్ సెంటర్లని కూడా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాలుగా మార్చినట్లు జానయ్య వివరించారు.మీడియా సమావేశం అనంతరం రిజిస్ట్రార్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ తో కలిసి జానయ్య ఆడిటోరియంలో స్నాతకోత్సవ ఏర్పాట్లని పరిశీలించారు.

### మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం..



**శివంపేట,ఆగస్టు01(సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన బ్యాగరి బాల్ నర్సయ్య శుక్రవారం ఉదయం మరణించడం జరిగింది.గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుల్ల సత్యం,బ్యాగరి నవీన్ సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

### ప్రగడ కోటయ్య జయంతి సందర్బంగా ఉత్తరపల్లి దయానంద్ ఘన నివాళి..



**నాంపల్లి,హైద్రాబాద్, ఆగస్టు01 (సూర్యరేఖ)** ప్రముఖ జాతీయోద్యమ నాయకుడు చేనేత పరిశ్రమ రక్షణ కోసం పోరాటం చేసిన యోధుడు చేనేతకు ఊపిరి పోసిన ఘనుడు నేత కార్మికులకు పితా మహుడు ప్రగడ కోటయ్య జయంతి సందర్బంగా ఆ మహనీయునికి బిజేవైఎం యువ నాయకులు,తెలంగాణ హిందూ యువ సేన వ్యవస్థాపకుడు అధ్యక్షుడు ఉత్తరపల్లి దయానంద్ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉత్తరపల్లి దయానంద్ మాట్లాడుతూ...కోటయ్య మరణాంతరం రాష్ట్ర ప్రభుత్వం వెంకటగిరిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు ప్రగడ కోటయ్య పేరు పెట్టిందన్నారు.చేనేత రంగం అభివృద్ధికి కోటయ్య అభిప్రాయాలు సూచనలు,సలహాలు విన్న ఆనాటి తోటి పార్లమెంట్ సభ్యులేకాక,ఆలనాటి ఉపరాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ సైతం అబ్బురపడేవారని అయన సేవలను మననం చేసుకున్నారు. ప్రగడ కోటయ్య లోటుని మరెవ్వరూ పూడ్చలేరన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ,ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టాలి..

**విద్యార్థి సేన ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ కి వినతిపత్రం**



**కామారెడ్డి,ఆగస్టు01(సూర్యరేఖ)**కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎంబీఏ,ఎంసీఏ ప్రొఫెషనల్ కోర్సులు ప్రవేశపెట్టాలని విద్యార్థి సేన ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ...కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికి,విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎంబీఏ,ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టడం ఎంతో అవసరమని,దూర ప్రాంతాల పేద,మధ్యతరగతి కుటుంబ విద్యార్థులు అధిక ఖర్చుల కారణంగా ఈ కోర్సులు చదవలేకపోతున్నారు.ఇది ఆర్థికంగా వారికి భారీ భారంగా మారింది.కావున ఈ కోర్సులు ఇక్కడ ప్రవేశం పెట్టడం వల్ల నేటి పోటీ ప్రపంచంలో మార్కెట్లో డిమాండ్ ఉన్న ఐటి,కార్పొరేట్ రంగాలలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.అలాగే ఉన్నత విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కూడా విద్యార్థుల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు ప్రధ్యుమ్న గోపాల్ అంజి వంశీ రవలి ప్రవళిక స్వరూప అధ్యాపకులు కార్తీక్ కవిత విజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి డాక్టర్ హరీష్ రాజ్




**మందమర్రి,ఆగస్టు01(సూర్యరేఖ)** పట్టణంలోని దీపక్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. శుక్రవారం దీపక్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన మందుల నిల్వలు, పరికరాలు మౌలిక సదుపాయాలు,వైద్య సేవలను, వ్యాక్సిన్ వివరాలను,గోల్డ్ చైన్ సిస్టంను పర్యవేక్షించి తగు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.అలాగే ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సంజీవని ఫొటోలను చూశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు వారి ఆధీనంలో ఉన్న ఉపకేంద్రములలో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉండాలని,వ్యాధుల ప్రభావిత ప్రాంతాలలో మున్సిపల్ వార్డులలో వ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలు వైద్య శిబిరంలోని ఏర్పాటు చేయాలని,అదేవిధంగా వైద్యాధికారులు మందమర్రి మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ కీటక జనిత వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నేటి నుండి ఏడు రోజులపాటు బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాల సందర్భంగా తల్లులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.అదేవిధంగా అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి వైద్య శిబిరంలో ఏర్పాటు చేయాలని, పాఠశాలల్లోని వంటగదిని,వంట సామాగ్రిని పర్యవేక్షణ చేసి తగు సూచనలు చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ఈ నెల రోజుల గర్భవతులు ఈటీడీలు నమోదు చేసుకుని వారి వివరములను భద్రపరచుకుని రోజువారిగా సమీక్ష చేసుకోవాలని అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరములు పైబడిన వారందరికీ పరీక్షలు చేసి వాటి వివరములను ఆన్లైన్లో నమోదు చేయలని, మందులు అందుబాటులో చేయడం చేయాలని ఆదేశించారు.అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఐఇసి ఆక్టివిటీస్ పైన,వారు అవలంబించిన ఎక్సెల్ విధానం పట్ల సంతృప్తి చెందారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ మానస,డాక్టర్ జాన్వి సురేఖ,మోహన్,బుక్క వెంకటేశ్వర్,జిల్లా మాస్ మీడియా అధికారి వెంకట సాయి,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతులు




**ఏఐటియూసి ఆధ్వర్యంలో ఏరియా వ్యాప్తంగా అన్ని గనులు,విభాగాల్లో ధర్నా**

**మందమర్రి,ఆగస్టు 01(సూర్యరేఖ)** సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనుల్లో,పలు విభాగాల్లో ధర్నా చేపట్టి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.శుక్రవారం ఏరియాలోని కేకే5, కేకేఓసి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్, సివిల్ డిపార్ట్ మెంట్, జనరల్ మేనేజర్ కార్యాలయంలో,ఎస్ పీసీ విభాగాల్లో ధర్నా చేపట్టి అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్,జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,లు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన లాభాలను తక్షణమే ప్రకటించి కార్మికులకు లాబాల వాటా చెల్లించాలని, అలాగే కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని,మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులను వెంటనే చెల్లించాలని కార్మికులకు నాణ్యమైన బూట్లను రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఆర్ఎస్ ద్వారా రిటైర్డ్ కార్మికులకు ఇచ్చే హాస్పిటల్ వైద్య సేవలు కోసం చార్జీలు వసూలు చేయకూడదని,రిటైర్ కార్మికులకు బెనిఫిట్స్,లను వెంటనే చెల్లించాలని ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్,లలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించి హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని పెర్క్స్ పై ఆదాయం పన్నులు యాజమాన్యం భరించాలని కోరారు.కార్మికులకు విటమిన్స్ పెంపు కోసం క్యాంటీన్ లలో గ్రుడ్డు బ్రెడ్డుతో పాటు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలనే డిమాండ్లతో అధికారులకు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే ముమ్మందు ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేకే 5 ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్,మర్రి కుమారస్వామి,పారిపల్లి రాజేశం కలువల శ్రీనివాస్ కే.ఓదెలు సృజన గీతిక పారుపల్లి సంజీవ్ సోమిశెట్టి రాజేశం ఎగ్గేటి రాజేశ్వరరావు సివి రమణ,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,తోట వెంకటస్వామి, విక్రమ్ సింగ్ సత్యనారాయణ సాధనవేణి ప్రభాకర్, రాజేష్ యాదవ్,ఫిట్ కార్యకర్తలు కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు..



**రామాయంపేట,ఆగస్టు01(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అనిల,డాక్టర్ హరి ప్రసాద్,డాక్టర్ నవ్యలతో కలిసి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామాయంపేట ఒకటవ వార్డులో వైద్య శిబిరాన్ని సందర్శించారు.అలాగే వార్డులో ఆశవర్కర్లు ఇంటింటికి వెళ్లి జ్వర సర్వేను నిర్వహించారు.అలాగే డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు.వర్షాకాలం సీజన్ లో దోమల ద్వారా మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని ప్రజలకు తెలిపారు. కుళాయిలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఎక్కువ రోజులు కుళాయిలలో నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు.మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది లార్వా నిరోధక చర్యలు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి వైద్యధికారులు తెలియజేశారు. అదేవిధంగా సాయంత్రం మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ సైదయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం ఉదయం వార్డులో దోమల మందు స్ప్రే చేసి రాత్రి సమయంలో ఫాగింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ హరిప్రియ,వార్డు ఆఫీసర్ ఎల్లయ్య,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సైదయ్య,వార్డు ఆఫీసర్ రవీందర్,ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం..



**ఉప్పల్,ఆగస్టు 01(సూర్యరేఖ)**ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియమాకాలు చేపట్టేందుకు గాను అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా కె.విజయ్ కుమార్ ప్రత్యేక ప్రకటన ద్వారా తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం 2025-26 విద్యాసంవత్సరానికి కళాశాలలో ఖాళీగా ఉన్న వాణిజ్య శాస్త్రం,(01),గణిత శాస్త్రం(01), పోస్టులకు సంబంధించి అతిథి అధ్యాపకుల నియామకాలు ఈనెల 5వ తేదీ నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ నందు డెమో,ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా చేపట్టనున్నట్లు తెలియజేశారు.అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని నెట్/సెట్/ పిహెచ్డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.బోధన అనుభవానికి (సరైన ధృవపత్రాలు గలవారికి) ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని,ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 4వ తేదీ సాయంత్రం నాలుగు గంటలలోపు తమ పూర్తి బయోడేటాతో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ జత చేసిన అప్లికేషన్ ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఉప్పల్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## జిల్లాలో 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు..

**జిల్లా ఎస్.పిడి.వి.శ్రీనివాసరావు**



**మెదక్:ఆగష్టు01(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (ఆగష్టు01వ తేది నుండి 31వ తేదీ వరకు)జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ)పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పి డి.వి.శ్రీనివాస రావు తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు,రాస్తా రోకోలు నిరసనలు ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్,లు,సభలు,సమావేశాలు నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజాల/ ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి తెలిపారు.కాబట్టి జిల్లా ప్రజలు,ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

## పాఠశాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన లయన్స్ సభ్యులు..



**రామాయంపేట,ఆగస్టు01(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని ఒకటవ వార్డు హరిజనవాడలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట స్నేహబంధు శాఖ సెక్రటరీ ఎం.దీప్చంద్ ఆధ్వర్యంలో హరిజనవాడ పాఠశాలకు వన్ హెచ్పి వాటర్ పంప్ ను విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరు త్రాగడానికి వాటర్ బబుల్స్,వాటర్ ట్యాప్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.పాఠశాల విద్యార్థులకు వాటర్ బబుల్స్ ను అందజేసిన లయన్స్ క్లబ్ వారికి పాఠశాల తరపున ఉపాధ్యాయులు,విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అపర్ణ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు దామోదర్ రావు,కోశాధికారి బాలరాజ్ సభ్యులు దీప్చంద్,శ్రీనివాసరావు కృష్ణమూర్తి రమేష్,సతీష్ రావు హరిజనవాడ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సమస్యల పరిష్కారానికి కృషి





**అధికారులపై ఆగ్రహం..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఆగస్టు01(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం దుర్గానగర్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు దెబ్బతిన భూగర్భడ్రైనేజీ వ్యవస్థ అదేవిధంగా దెబ్బతిన్న నాలా బాక్స్ డ్రైన్ వ్యవస్థ సంబంధిత సమస్యలను జీహెచ్ఎంసీ,జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్షాకాలం హైడ్రా సిబ్బందితో తక్షణమే తాత్కాలికంగా సమస్యలు పరిష్కరించారు. అదేవిధంగా రెండు,మూడు రోజుల్లో డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభమవుతాయని నాలాకు సంబంధించిన పనులు కూడా ప్రారంభమవుతాయని స్థానికులకు తెలిపారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులు త్వరగా పూర్తిచేయాలని పనులలో ఎక్కడ కూడా ఇలాంటి నాణ్యత లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రజలకు



అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తివాసులు తన దృష్టికి తీసుకుని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బస్తీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్మోహన్ రెడ్డి శ్రీనివాస్,మల్లేష్ యాదవ్ బొమ్మరాజు నరసింహ శ్రావణ్ గౌడ్,జిత్తు కిషోర్ శేఖర్,రాజు యాదవ్ గణేష్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,శంకర్ రెడ్డి జీహెచ్ఎంసీ ఏఈ నరసింహ మూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ జలమండలి మేనేజర్ ప్రసాద్ జిహెచ్ఎంసి జవాన్ శేఖర్,హైడ్రా సిబ్బంది బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దార్శనీకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**అంబేద్కర్ మహిళా సంఘం జిల్లా కమిటీ ఎన్నిక**

**మందమర్రి,ఆగస్టు01(సూర్యరేఖ)**మహిళా రిజర్వేషన్ల కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసి,ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించడానికి సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిన గొప్ప మహిళా దార్శినీకుడు,దూర దృష్టి గల నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అన్నారు.శుక్రవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్బులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా మహిళా కమిటీ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళలు ఆర్థిక సాంఘిక విద్యా రంగాల్లో కూడా సాధికారత సాధించినపుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని నేడు గ్రామీణ మహిళలు తమ హక్కుల కోసం అంబేద్కర్ స్ఫూర్తితో నేడు ముందుకు సాగాలన్నారు. మంచిర్యాల జిల్లాలో మహిళా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నందుకు మహిళలను ఆయన అభినందించారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్



ప్రెసిడెంట్ బొంకురి మధు మాట్లాడుతూ..ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల హక్కుల కోసం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ మాట్లాడుతూ..మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని విద్య ద్వారా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ జ్ఞానిగా ఎదిగాడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు అత్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మంచిర్యాల జిల్లా మహిళా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.జిల్లా గౌరవ అధ్యక్షురాలుగా సుంకరి లక్ష్మీ అధ్యక్షురాలుగా బండ శాంకరి ఉపాధ్యక్షురాలుగా ఇడుగురాల పద్మజ,ఉప్పులేటి గోపిక,భాస్కరీ సునీత,సుహాసిని,జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొట్టె స్వర్ణ,సంయుక్త కార్యదర్శులుగా దరిపల్లి స్వరూప దుర్గం భాగ్యలక్ష్మి,ఆవునూరి కవిత,సమీండ్ల లక్ష్మి ప్రచార కార్యదర్శిలుగా పులిపాక భాగ్యలక్ష్మి గాజుల స్వర్ణ లత,సల్లూరి భవాని,సునత్కారి మాధురి జిల్లా కోశాధికారిగా రేండ్ల రుక్మిణి,జిల్లా కార్యవర్గ సభ్యురాళ్లుగా కట్ల భాగ్యలక్ష్మి, సురమళ్ళ జ్ఞానలీల,దాసరి శోభారాణిలను ఎన్నుకున్నారు. అనంతరం వారిచేత అంబేద్కర్ ప్రమాణం చేయించారు. అంబేద్కర్ యువజన సంఘ మహిళా విభాగం అధ్యక్షురాలు బండ శాంకరి మాట్లాడుతూ..జాతీయ స్థాయిలో మహిళా బిల్లును ప్రవేశపెట్టి అమలు కోసం మద్దతు ఇచ్చిన మొట్టమొదటి రాజకీయవాది బాబాసాహెబ్ అంబేద్కర్ అని మహిళలకు విద్యా సామాజిక ఆర్థిక రంగాల్లో సమాన హోదా కల్పించి వారిని ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని మహిళలకు వారసత్వం ఆస్తి హక్కులు కల్పించి పునర్వివాహ చట్టాన్ని తీసుకొచ్చిన వ్యక్తి అంబేద్కర్ అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ యువజన మహిళా విభాగ సంఘం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అసంపల్లి శ్రీనివాస్,కొల్లూరి రవి కుమార్,జిల్లా నాయకులు మామిడిపల్లి అంజయ్య,జాడి నరేష్,మద్దెల నర్సింహులు,కోటపల్లి మండల అధ్యక్షుడు కుమ్మరి రాజేందర్,బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్,ఆటో కార్మిక సేవాసమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి రోడ్లపై పసుపు సంచారాన్ని నివారించండి

**మున్సిపల్ కమిషనర్ రమేష్ కు వినతి పత్రం**

**బెల్లంపల్లి,ఆగస్టు01(సూర్య రేఖ)**బెల్లంపల్లిలో వీధి కుక్కలు, పశువుల సంచారం తీవ్రంగా ఉందని,దీంతో పలు కాలనీల్లో ప్రజలు గాయాల పాలవుతున్నారని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనర్స్ కోరారు.ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రమేష్ కు వినతిపత్రం అందజేశారు.పశువులు రోడ్లపై తిష్ట వేసి రాత్రులు వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా వీధి కుక్కలతో ప్రజలు బడికి వెళ్లే విద్యార్థులు కుక్కల భయంతో ఇబ్బంది పడుతున్నారని వెంటనే చర్యతీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమాజ చైతన్యంలో యువత పాత్ర కీలకం..

**పుర ప్రముఖుల పిలుపు**



**రాజేంద్రనగర్,ఆగస్టు01(సూర్యరేఖ)**నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజ చైతన్యం కోసం సంఘటితంగా పని చేయాలని అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ పుర ప్రముఖులు పిలుపునిచ్చారు.హైదర్ గూడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పతాక ఏర్పాటు కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు,పుర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుర ప్రముఖులు మాట్లాడుతూ...యువత లైబ్రరీ,డిజిటల్ లైబ్రరీలు,కమ్యూనిటీ హాల్స్ ఏర్పాట్ల ద్వారా సమాజంలో మరింత చైతన్యం తీసుకురావడానికి ముందుకు రావాలని పుర ప్రముఖులు పిలుపునిచ్చారు. డ్రగ్స్ వంటి సాంఘిక దురాచారాల నిర్మూలనకు నడుం బిగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,మేడం రామేశ్వరరావు,నారగూడెం మల్లారెడ్డి,చనివెళ్లి శేఖర్ రెడ్డి చేట్టిగారి నరేందర్ సోమారం రాజ్ కుమార్ రవీందర్ నల్లింగ్ రమేష్ జయానంద రెడ్డి,కాశీ విశ్వనాథ్ గౌడ్ పెంటారెడ్డి,బాల్ రెడ్డి,విజయ్ కుమార్ ప్రణవభక్త సమాజం ప్రతినిధులు మోంద్ర నర్సింహ అశోక్ హరినాథ్,నేతాజీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు రాజేందర్ ధనుంజయ్ శ్రీశైలం బాలకృష్ణ హరి జగన్ శ్రీనివాస్ సాయినాథ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..



**రామయంపేట,ఆగస్టు01(సూర్యరేఖ)**రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన వగ్గు లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయం విషయం గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలనుండి తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి వారి కుటుంబానికి రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు చిట్టిమల్లి నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు తాటిపల్లి రాంకీ,శ్రీకాంత్ సాగర్,శ్రవణ్ గౌడ్,పాపయ్యగారి నరసింహులు వగ్గు కృష్ణ,బబ్లూ శ్రీకాంత్,వగ్గు రమేష్ రఘుపతి సాగర్,పవన్ సాగర్, కిశోర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్,యజమానులకు కౌన్సిలింగ్



**ముస్తాబాద్,ఆగస్టు01(సూర్య రేఖ):** ట్రాక్టర్ డ్రైవర్ల అతి వేగం వలన చాలా మంది ప్రమాదాలకు గురైన ఘటనలు ఎన్నో ఉన్నాయి.ఇటీవలే ఒక ప్రమాదము జరిగి కాలు,చేతులు విరిగిన సంఘటనలు మండలములో వెలుగు చూసాయి.ఈ ప్రమాదాల నియంత్రణకు ముస్తాబాద్ మండల ఎస్సై గణేష్ ఆద్వర్యంలో మండలంలోని ట్రాక్టర్,ఓనర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ..ప్రతి ట్రాక్టర్ కు నంబర్ ప్లేట్,ఇన్సూరెన్స్,ఆర్సీ,తప్పకుండా ఉండాలని,ప్రతి డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని,మైనర్ లు వాహనాన్ని నడిపితే చట్టరీత్య నేరమని,అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే రిమాండ్ కు తరలిస్తామని ట్రాక్టర్ యజమానులకు వివరించారు.

# రామాయంపేటలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం





కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

**రామయంపేట,ఆగస్టు01(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో రెండో శుక్రవారం శ్రావణ మాసంలో నిష్ఠతో హిందువులు పవిత్రంగా నిర్వహించేటువంటి వరలక్ష్మి వ్రతాన్ని కుంకుమ పూజ కార్యక్రమాన్ని మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది వక్త మౌనిక సుంకర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. శ్రావణమాసం ప్రారంభంలో వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలిచే ఆచారం మనందరిపై ఉందన్నారు.వరలక్ష్మిదేవిని పూజిస్తే అష్టలక్ష్మి దేవతలను పూజించినట్లే సమాజంలో మన కుటుంబం క్షేమంగా ఉండాలని అష్ట ఐశ్వర్యాలు కలగాలన్నారు.మన యొక్క సంప ద పెరగాలని కీర్తి ప్రతిష్టలు పెరగాలని సంతో షంగా ఉండాలని ఈవ్రతాన్ని జరుపుకుంటున్నమన్నారు. భారతమాత కోసం మహిళలందరం కంకణం కట్టుకొని తాము పని చేస్తామన్నారు.అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ మహిళలకు ఎలాంటి రక్షణ లేకుండాపోయిందన్నారు.మహిళల రక్షణ కోసం తమను తామే కాపాడుకుంటామన్నారు. హిందువుల ఆలయాలను కాపాడలేని తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హిందూ మహిళలకు ఆలయాలను ఎలా కాపాడతారన్నారు.హైదరాబాద్ నాంపల్లిలో దుర్గమాత నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. అదేవిధంగా పెద్దమ్మతల్లి ఆలయమును రెవేన్యూ అధికారులు పోలీసు యంత్రాంగంతో కూల్చివేయడం జరిగిందని ఇలాంటి ఘటనలకు ఎందుకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతగా తీసుకొని హిందూ మహిళల ఆలయాల రక్షణకు కట్టుబడి పని చేయాలన్నారు.లేనియెడల తెలంగాణ రాష్ట్రం లో ఉన్న హిందూ మహిళలందరం కలిసి తామే మహిళలందరం ఆలయలను కాపా డుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు పబ్బ సత్యనారాయ ణ,జిల్లా మాతృశక్తి సంయోజిక గౌరిశెట్టి అనంత లక్ష్మి,జిల్లా సత్సంగ్ సంయోజిక తడుపునూరి స్వరూప,జిల్లా మాతృ శక్తి సహా సంయోజిక పబ్బ చంద్రకళ, ప్రఖండ సంయోజిక బొమ్మల లావణ్య ఆర్యవైశ్య సంఘం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు







**బెజ్జంకి :** మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం 10.15 అయిన కూడా స్టాఫ్ నర్స్ లక్ష్మి, అటెంటర్ తప్ప ఆసుపత్రిలో సిబ్బంది ఎవరూ లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంప్లైంట్ రాసి డిఎం అండ్ హెచ్ ఓ కి పంపించి సమయానికి రాని వారిపై యాక్షన్ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మండలంలో పలు గ్రామాల్లో ఏఎన్ఎం సిబ్బంది ఫీలింగ్ కి వెళ్లారని తెలుపగా ఇతర అధికారులతో ఫోన్ మాట్లాడి ఎంక్వైరీ చెయ్యాలని తెలిపారు. కుక్క కాటు ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడుతూ వైద్యం బాగా చేస్తున్నారా సమయానికి వస్తున్నారా అనే విషయాలను ఆరా తియ్యగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని నివారణ ఇంజక్షన్ వేయాలని నర్సుని ఆదేశించారు. అటెండర్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మెరుగైన వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు అందించి ఎరువుల వివరాలను ఆరా తీశారు. కేంద్రంలో బోర్డుపై రోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని యజమాని మధు కి తెలిపారు. రిజిస్టర్ లు వెరిఫై చేస్తూ రైతులకు భూమి ప్రకారము ఎరువుల అందజేయాలని ఇష్టానుసారంగా ఇలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టాక్ రికార్డు రాయడంలో పలు సూచనలు చేశారు. గోదాంలో ఎరువులు పరిశీలించి, స్టాక్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్ లో ఉన్న వివరాలకు మ్యాచ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మసీ రిజిస్ట్రీ ఎన్ని చేశారని ఆరా తీసి పూర్తిచేయాలని ఏఈఓ కి తెలిపారు. స్టాకు గోదాం లో ఎరువులు సేల్స్ రిజిస్టర్ పూర్తి సమాచారాన్ని తీసుకురావాలని ఏడిఏ కి తెలిపారు.మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 73 శాంక్షన్ కి 59 గ్రౌండింగ్ అయ్యాయని సెక్రటరీ తెలిపారు. నిర్మాణం లో కల్లూరు మంజుల, బండి పల్లి మానేవ్వ, బండిపల్లి రాజవ్వ, బండి పల్లి లక్ష్మి ఇండ్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం పూర్తి చేస్తే అంతే వేగంగా మీ అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు. బేసిపేట్ పూర్తయినా కూడా పేమెంట్ రాలేదని లబ్ధిదారులు అడగగా, సెక్రటరీ బ్యాంక్ అకౌంట్ లో సాంకేతిక ప్రాబ్లం ఉందని, దానికి ఈ కేవైసీ చేసుకుంటే త్వరగా పేమెంట్ కి ఎలాంటి ఇబ్బంది కలగదని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. అలాగే ఇందిరమ్మ నిర్మాణాల వలన నిర్మాణం సామాగ్రి కి రేట్లు ఎక్కువ పెంచారని లబ్ధిదారులు తెలుపగా తాసిల్దార్, ఎంపీడీవో పలు దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించి ధరలను స్థిరీకరణ చేయాల్సిందిగా ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ ఐ సౌజన్య, ఎంపీవో తదితరులు ఉన్నారు.

# నువ్వు పోలీస్వా లేక... కాంగ్రెస్ కార్యకర్తవా?

**జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరునగర్ నందు గత 30 ఏండ్లు గా బర్ల ఫామ్ పెట్టుకుని, పాలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న కూరాకుల ఓదెలు - లలిత లకు చెందిన గేదెల ఫామ్ ను కూల్చివేసిన మునిసిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గేదెలను తోలి నిరసన తెలిపిన రైతు ఓదెలు ఇంటి వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ వారికీ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సంఘీభావం తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...కూరకుల ఓదెలు యొక్క పశువుల కొట్టాన్ని చాలా దుర్మార్గంగా,ఈ రాష్ట్రంలో చట్టమే లేదన్నట్లు,నేను చెప్పేదే చట్టం అన్నట్లు కూలగొట్టడం జరిగింది. నిన్న పోలీసు, మున్సిపల్ అధికారులు ఇంత విచ్చల వీడి అధికారం ఎక్కడి నుండి వచ్చిందో అర్థం కావడం లేదని అన్నారు.పోలీసు అధికారులు చట్టాన్ని కాపాడాలి కానీ భూపాలపల్లి లో ఒక్కరి మోచేతి నీళ్ళు తాగడం సరికాదని,ఇదే కాదు భూపాలపల్లి లో చాలా జరుగుతున్నాయని అయినా ఎస్ పీ జిల్లా హెడ్ క్వార్టర్లోనే ఉన్నా కూతవేటు దూరంలో ఇంత దుర్మార్గం జరుగుతుంటే ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఇక్కడుండేటట్టువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆయన ఎమ్మెల్యే కార్యకర్తగా పనిచేయాలనుకుంటే యూనిఫాం తీసి చేయాలని, లేదంటే ఖాకీ డ్రెస్ వేసుకుంటే సీ ఐ గా వ్యవహరించాలని చెప్తున్నారు. ఈ సందర్భంగా సీ ఐ కి ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్న మీరు చిన్న వయసు వారు,మీకు ఇంకా చాలా భవిష్యత్ ఉందనిఎమ్మెల్యేకి అనుచరుడిగా పనిచేయడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే ఏది చెపితే అది చేయడం సరియైన పద్ధతి కాదనిఈ స్కూల్ కి భూమి దానం చేసినటువంటి మోహినోద్దీన్ ఈ స్కూల్ బాట కోసం ఆనాడే 12 ఫీట్స్ రోడ్డు ఇవ్వడం జరిగిందని అందులో రోడ్డు నిర్మించాలని,ప్రైవేట్ ప్రాపర్టీలో దౌర్జన్యంగా రోడ్డు వేయడానికి మీకు అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు.

## అభాగ్యురాలి ఆవేదన....

- మేము ఇందిరమ్మ ఇంటికి అర్హులము కాదా...



**కొల్చారం,ఆగస్టు01(సూర్య రేఖ):** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ప్రకటించింది.మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేము చెప్పిన వారికే ఇల్లు ఇప్పిస్తామంటూ ఒంటెద్దు పోకడ పోతున్నారు.గ్రామానికి చెందిన కన్నెబోయిన వినోద మాట్లాడుతూ..మా భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయాడని తనకు ముగ్గురు పిల్లలు అని గత ఐదు సంవత్సరాల క్రితం ఇల్లు కూలిపోవడంతో బతుకుదెరువు కోసం హైదరాబాదు వెళ్లి కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు.ఇంకా ఎన్నేళ్లు పట్నం బతుకు బ్రతకగలం మాకు వ్యవసాయం ఆస్తిపాస్తులు ఏమీ లేవు ప్రభుత్వం పక్కా ఇల్లు ఇస్తుంది అంటే దరఖాస్తు పెట్టుకున్నాం ఇటీవల పంచాయతీ కార్యాలయంలో ప్రకటించిన జాబితాలో పేరు వచ్చింది.కానీ మాకు ఇల్లు రాకుండా అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీలోని కొంతమంది మాకు ఇల్లు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లు లేని అభాగ్యురాలికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ నాయకులకు ఎంతైనా అవసరం ఉంది.

## అభిమానుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు..



**శివంపేట:ఆగస్టు01 (సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వేడుకలు అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిఎన్జి యువసేన సభ్యులు జన్మదిన వేడుకలను సంబంధించిన పూర్తి ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఎన్జి సభ్య లు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్య ఉన్న నేనున్నానంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశా రు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి చిన్న వయసులో ప్రజల ఆధార అభిమానాన్ని పొందుతున్న పులిమామిడి నవీన్ గుప్తా ముందు ముందు మంచి ఉన్నత పదవులు ఆశించి ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట మండలంలోని అనేక గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పులిమామిడి నవీన్ గుప్తాను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టాలి

**బీసీలను మోసగించడమే కాంగ్రెస్ నైజం..**

**రిజర్వేషన్ నుంచి కామారెడ్డి డిక్లరేషన్ వరకు వంచన..**

**ధర్నాచౌక్ కు తరలివెళ్లాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పిలుపు..**



**రాజేంద్రనగర్,ఆగస్టు01(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు,కేంద్ర బొగ్గు,గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి,జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే.లక్ష్మణ్,లు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నట్లు తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ బీసీలపై కాంగ్రెస్ పార్టీ కపట నాటకం,బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిపై మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి ధర్నాచౌక్ ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద పెద్ద ఎత్తున తరలివెళ్లాలని అన్నారు.ధర్నాను విజయవంతం చేద్దామని పిలుపునించారు.స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు మొదలుకొని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ దాకా అడుగడుగునా దగా చేస్తున్నదని దుయ్యబట్టారు."బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ తీసుకొచ్చింది.దాన్ని అమలు చేయడం మాత్రం తమ పరిధిలో లేదనడం ప్రజల్ని అవమానించడమే.రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ఏఒక్క అంశాన్నీ అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తుందని వై.శ్రీధర్ ఆరోపించారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ నుండి ప్రతి డివిజన్ నుండి వందలాది సంఖ్యలో ఈ కార్యక్రమానికి రావలసిందిగా కోరారు.

# బిజినెస్

## అధిక సుంకాలతో జీడీపీ తగ్గొచ్చు




అమెరికా విధిస్తున్న అధిక సుంకాలు భారత జీడీపీని దెబ్బతీయనున్నాయని విత్త సంస్థ బార్క్‌లెస్ విశ్లేషించింది. భారత వస్తువులపై 25 శాతం సుంకాలు సహా రష్యన్ దిగుమతు లపై అదనపు జరిమానా విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీని 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) తగ్గించనుందని అంచనా వేసింది. అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగుతు న్నందున.. తుది సుంకాలు 25 శాతం కంటే తక్కువగా ఉండవచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ, ఐఎంఎఫ్ 6.4 శాతంగా, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ 6.5 శాతంగా అంచనా వేశాయి. అమెరికా అధిక సుంకాలతో భారత్‌కు చెందిన ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వస్త్రాలు వంటి రంగాలు సుంకాల ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. వ్యవసాయం , డెయిరీ రంగాలలో మార్కెట్ యాక్సెస్ విషయంలో భారతదేశం గతంలో జాగ్రత్తగా వ్యవహరించిందని మూడీస్ అనలిటిక్స్ అసోసియేట్ ఎకనమిస్ట్ అదితి రామన్ పేర్కొన్నారు.

## జపాన్‌ను అధిగమించి భారతదేశం



సౌరశక్తి ఉత్పత్తిలో జపాన్‌ను వెనక్కి నెట్టి భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా అవతరించిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ నుండి వచ్చిన డేటాను ఉటంకిస్తూ, భారతదేశం ఇప్పటివరకు 1,08,494 గిగావాట్ అవర్ సౌరశక్తిని ఉత్పత్తి చేసిందని, జపాన్ 96,459 +ఔష్ట్ర సౌరశక్తిని ఉత్పత్తి చేసిందని ఇంధన మంత్రి అన్నారు. భారతదేశం జపాన్‌ను అధిగమించింది. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తిదారుగా అవతరించిందని కేంద్ర ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ నుండి డేటాను ఆయన ప్రస్తావించారు. భారతదేశం ఇప్పటివరకు 1,08,494 గిగావాట్ గంటల సౌరశక్తిని ఉత్పత్తి చేసిందని, జపాన్ 96,459 +ఔష్ట్ర సౌరశక్తిని మాత్రమే ఉత్పత్తి చేసిందని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచ క్లీన్ ఎనర్జీ విప్లవానికి నాయకత్వం వహిస్తోందని కేంద్ర మంత్రి అన్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన ఆధారిత విద్యుత్ సామర్థ్యం అనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని చేరుకోవడానికి భారత్ బహుముఖ విధానంతో పనిచేస్తున్నందున ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ దిశలో భారతదేశం సాధించిన పురోగతి ఇంధన భద్రతను పెంచడమే కాకుండా ప్రపంచ వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా ఒక బలమైన అడుగుగా కూడా నిరూపితమైందన్నారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ 2024 డేటా ప్రకారం, సౌర౹ాం సామర్థ్య వృద్ధిలో చైనా ముందుంది. ఇది 2023లో 260 గిగావాట్లను ఉత్పత్తి చేసింది. ఇది మునుపటి సంవత్సరం కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. చైనా 14వ పునరుత్పాదక ఇంధన ప్రణాళిక 2022లో అమలు చేయడానికి ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకుంది.

# అమెరికాకు కోలుకోలేని దెబ్బ



ఫ్-35 యుద్ధ విమానాలను కొనుగోలుకు భారత్ నిరాకరణ ట్రంప్ దెబ్బ మామూలుగా పడలేదు. భారత్‌పై కనికరం లేకుండా 25శాతం సుంకాలని వేశారు. భారత్ పాక్ యుద్ధాన్ని ఆపేశాను.. అవన్నీ ట్రేడ్ డీల్స్ బెదిరింపులతోనే అంటూ గప్పాలు కొట్టుకున్న అమెరికా అధ్యక్షుడు.. ఇప్పుడు భారత్‌ను దొంగదెబ్బతీశారు. 25శాతం సుంకాలతోపాటు.. బయటకు చెప్పని పెనాల్టీ కూడా విధించారు. రష్యాతో భారత్ వాణిజ్యం చేస్తున్న కారణంగానే పెనాల్టీ విధిస్తున్నట్లు ప్రకటించారు. అంటే 25శాతం ప్లస్ పెనాల్టీ అంటే అది ఎంత శాతానికి చేరుతుందో ఇప్పడే బయటపడే విషయం కాదు. భారత్‌పై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పిడుగు వేశారు. పాతిక శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి అనేక కారణాలు చెబుతున్నా.. అక్కసుతోనే ఈ టారిఫ్‌లు వేశారన్నది సుస్పష్టం. బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగులాంటి టారిఫ్‌ను సంధించారు. ఇది ప్యూర్ మైండ్‌గేమ్‌తో తీసుకున్న డెసిషన్. దీంతో భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది. ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్-అమెరికా మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈలోగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 7 నుండి ఈ సుంకాలు అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నివేదిక ప్రకారం, అమెరికాకు ఫ్-35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి భారత్ నిరాకరించింది. అమెరికన్ ఉత్పత్తుల కొనుగోలును వేగవంతం చేయాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పటికీ, అమెరికా నుండి అదనపు రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం లేదని అధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. బ్లూమ్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఫ్-35 స్టీల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోలుపై ఆసక్తి లేదని భారత్ అమెరికాకు తెలియజేసిందని పేర్కొంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 2025లో అమెరికాను సందర్శించారు. వైట్ హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిశారు. ఈ సందర్భంగా, ట్రంప్ భారతదేశానికి ఫ్- 35 యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకొచ్చారు. అయితే దేశీయంగా రక్షణ పరికరాల ఉమ్మడి రూపకల్పన, తయారీపై దృష్టి సారించిన భాగస్వామ్యాలపై భారత ప్రభుత్వం ఎక్కువ ఆసక్తి చూపుతుందని అధికారులు తెలిపారు. దీనిపై భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించలేదు. ఆగస్టు 1 నుండి భారతదేశం నుండి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. రష్యా నుండి దిగుమతులకు శిక్షాత్మక చర్యగా భారత దేశంపై జరిమానాను కూడా విధించారు. ఇది 25 శాతం సుంకం నుండి వేరుగా ఉంటుంది. భారతదేశం సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నందున అమెరికా భారతదేశంతో సాపేక్షంగా తక్కువ వాణిజ్యం చేసిందని ట్రంప్ భావిస్తున్నారు.

# తగ్గిన బంగారం గిరాకీ అధిక ధరలే ప్రధాన కారణం



ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత్‌లో గోల్డ్ డిమాండ్ వార్షిక ప్రాతిపదికన 10 శాతం తగ్గి 134.9 టన్నులకు పరిమితమైందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) గురువారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గత ఏడాది ఇదే కాలానికి పసిడి గిరాకీ 149.7 టన్నులుగా నమోదైంది. విక్రయాల విలువ పరంగా చూస్తే, ఈ జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో బంగారం డిమాండ్ 30 శాతం పెరిగి రూ. 1,21,800 కోట్లకు చేరింది. క్రితం సంవత్సరంలో ఇదే సమయానికి డిమాండ్ విలువ రూ. 93,850 కోట్లుగా నమోదైంది. సమీక్షా కాలంలో బంగారం ధర తొలిసారిగా రూ.లక్షకు చేరడంతో.. గిరాకీ పరిమాణం తగ్గినప్పటికీ, విలువలో వృద్ధి నమోదైందని డబ్ల్యూజీసీ రీజినల్ సీఈఓ-ఇండియా సచిన్ జైన్ అన్నారు. ఈ ఏడాది ప్రథమార్ధం(జనవరి-జూన్)లో బంగారం గిరాకీ దాదాపు 253 టన్నులుగా ఉండగా.. పూర్తి ఏడాదికి గిరాకీ 600-700 టన్నుల స్థాయిలో ఉండవచ్చని ఆయన అంచనా వేశారు. అధిక ధరల కారణంగా జూన్ క్వార్టర్‌లో స్వర్ణాభరణాల విక్రయాలు 17 శాతం తగ్గి 88.8 టన్నులకు పరిమితమయ్యాయి. 2024లో ఇదే కాలానికి 106.5 టన్నుల సేల్స్ జరిగాయి. గోల్డ్ జువెలరీ విక్రయాల విలువ మాత్రం 20౹ వృద్ధితో రూ. 80,150 కోట్లుగా నమోదైంది. ఈ ఏప్రిల్-జూన్‌లో బంగారంలో పెట్టుబడులు 7 శాతం పెరిగి 46.1 టన్నులకు చేరగా.. పెట్టుబడుల విలువ ఏకంగా 54 శాతం వృద్ధితో రూ. 41,650 కోట్లుగా నమోదైంది. పసిడి దీర్ఘకాలంలో మెరుగైన ప్రతిఫలాలు అందించగలదన్న ఇన్వెస్టర్ల నమ్మకాన్ని ఇది నొక్కి చెబుతోందని సచిన్ జైన్ అన్నారు. జూన్ క్వార్టర్‌లో భారత్‌లోకి పసిడి దిగుమతులు 34 శాతం తగ్గి 102.5 టన్నులుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో దేశంలోకి 150 టన్నుల బంగారం దిగుమతైంది. సమీక్షా కాలంలో గోల్డ్ రీసైక్లింగ్ (పాత బంగారం పునర్వినియోగం) ఒక శాతం పెరుగుదలతో 23.1 టన్నులుగా నమోదైంది. ఈ ఏప్రిల్ - జూన్‌లో ప్రపంచవ్యాప్తంగా బంగారం గిరాకీ 3 శాతం పెరిగి 1,249 టన్నులకు చేరింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (ఈటీఎఫ)లోకి పెట్టుబడులు భారీగా పెరగడం ఇందుకు కారణమని డబ్ల్యూజీసీ తెలిపింది. అంతేకాదు, సెంట్రల్ బ్యాంకులు కూడా 166 టన్నుల బంగారం కొనుగోలు చేశాయని రిపోర్టులో వెల్లడించింది.

# రికార్డు తిరగరాసిన టీమిండియా

# స్పోర్ట్స్

ఓవల్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్ట్‌లో టీమిండియా ఓ రికార్డును తిరగరాసింది. ఓ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగుల విభాగంలో భారత్ తమ పూర్వపు రికార్డును బద్దలు కొట్టింది. 1978-79 వెస్టిండీస్ సిరీస్‌లో భారత్ ఆరు టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 3270 పరుగులు చేసింది. ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు ఓ సిరీస్‌లో భారత జట్టు చేసిన అత్యధిక పరుగులు ఇవే. ప్రస్తుత సిరీస్‌తో టీమిండియా తమ పాత రికార్డును బద్దలు కొట్టి కొత్త రికార్డును నెలకొల్పింది. ఈ ఇంగ్లండ్ సిరీస్‌లో భారత్ ఐదో టెస్ట్ మ్యాచ్ తొలి రోజు పాత రికార్డును చెరిపేసింది. తొలి రోజు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. ఈ స్కోర్‌తో ఈ సిరీస్‌లో భారత్ పరుగుల సంఖ్య 3393 పరుగులకు చేరింది. ఈ సిరీస్ మొత్తంలో భారత్ చేసిన ఈ పరుగులు 1995 నుంచి ఓ సిరీస్‌లో ఓ జట్టుచే చేయబడిన అత్యధిక పరుగులు కూడా కావడం మరో విశేషం.

మ్యాచ్ విషయానికొస్తే.. 204/6 స్కోర్ వద్ద రెండు రోజు ఆట ప్రారంభించిన భారత్.. సెషన్ ప్రారంభమైన గంటలోపే 224 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్లు కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్ పెద్దగా పరుగులేమీ జోడించకుండానే పెవిలియన్‌కు చేరారు. ఆతర్వాత వచ్చిన సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ కనీసం ఖాతా కూడా తెరవకుండానే ఔటయ్యారు.

ఇవాల్టి ఆటలో అట్కిన్సన్ వీర లెవెల్లో విజృంభించాడు. చివరి నాలుగు వికెట్లలో మూడు వికెట్లు (సుందర్, సిరాజ్, ప్రసిద్ధ్) అతనే తీశాడు. చాలాకాలం తర్వాత అర్ధసెంచరీతో రాణించిన




కరుణ్‌ను టంగ్ బోల్తా కొట్టించాడు. ఇంగ్లండ్ పేసర్ గస్ అట్కిన్సన్ (21.4-8-33-5) ధాటికి భారత ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. అట్కిన్సన్‌కు జోష్ టంగ్ (16-4-57-3), క్రిస్ వోక్స్ (14-1-46-1) సహకరించారు.

భారత ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 2, కేఎల్ రాహుల్ 14, సాయి సుదర్శన్ 38, శుభ్‌మన్ గిల్ 21, కరుణ్ నాయర్ 57, రవీంద్ర జడేజా 9, ధ్రువ్ జురెల్ 19, వాషింగ్టన్ సుందర్ 26, సిరాజ్, ప్రసిద్ధ్ డకౌట్ అయ్యారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ రెండో రోజు రెండో సెషన్ సమయానికి 2 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. జాక్ క్రాలే (64), బెన్ డకెట్ (43) ఔట్ కాగా.. ఓలీ పోప్ (18), జో రూట్ (4) క్రీజ్‌లో ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణ తలో వికెట్ తీశారు. కాగా, ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకపడిన విషయం తెలిసిందే.

## చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్ ఓపెనర్లు

టీమిండియాతో ఐదో టెస్టు సందర్భంగా ఇంగ్లండ్ ఓపెనర్లు బెక్ డకెట్ జాక్ క్రాలీ సరికొత్త చరిత్ర లిఖించారు. భారత జట్టుపై అత్యధిక పరుగులు సాధించిన ఇంగ్లండ్ ఓపెనింగ్ జోడీగా రికార్డులకెక్కారు. అదే విధంగా.. టీమిండియాపై టెస్టుల్లో అత్యధికసార్లు 50 పరుగులకు పైగా భాగస్వామ్యం నెలకొల్పిన జోడీగా నిలిచారు. ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీ లో భాగంగా భారత్- ఇంగ్లండ్ మధ్య ఓవల్ మైదానంలో గురువారం ఐదో టెస్టు మొదలైన విషయం తెలిసిందే. సిరీస్ ఫలితాన్ని తేల్చే ఈ కీలక మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటిం గ్ చేసిన గిల్ సేన.. 224 పరుగులకు ఆలౌట్ అయింది.

**224 పరుగులకు టీమిండియా ఆలౌట్**

వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (38), ఐదో స్థానంలో ఆడిన కరుణ్ నాయర్ (57) తప్ప మిగిలిన వారంతా విఫలమయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో పేసర్ గస్ అట్కిన్సన్ (%+బంఛ్ఎఱఅంశీఅ%) ఐదు వికెట్లు కూల్చి టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. ఈ క్రమంలో శుక్రవారం నాటి రెండో రోజు ఆటలో భాగంగా తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలీ శుభారంభం అందించారు. డకెట్ 29, క్రాలీ 21



పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉన్న వేళ.. టీమిండియాపై 936 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో ఆండ్రూ స్ట్రాస్- అలిస్టర్ కుక్ జోడీని వీరు అధిగమించారు.

**కుక్- స్ట్రాస్‌లను అధిగమించి..**

కాగా డకెట్- క్రాలీ జోడీ టీమిండియాపై ఇప్పటికి ఓవరాల్‌గా 936 పరుగులు పూర్తి చేసుకోగా.. కుక్- స్ట్రాస్ కలిసి 20 ఇన్నింగ్స్‌లో 932 పరుగులు సాధించారు. అదే విధంగా.. అత్యధికంగా ఎనిమిదిసార్లు డకెట్- క్రాలీ 50 ప్లస్ పార్ట్‌నర్‌షిప్స్ నమోదు చేశారు. ఇదిలా ఉంటే.. డకెట్ అర్ధ శతకానికి చేరువైన వేళ టీమిండియా పేసర్ ఆకాశ్ దీప్ అద్భుత డెలివరీతో అతడిని పెవిలియన్‌కు పంపాడు. 38 బంతులు ఎదుర్కొని 43 పరుగులు చేసిన డకెట్.. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. మరోవైపు.. భోజన విరామ సమయానికి 16 ఓవర్ల ఆట ముగిసేసరికి క్రాలీ అర్ధ శతకం (52) పూర్తి చేసుకోగా.. వన్‌డౌన్ బ్యాటర్ ఓలీ పోప్ 12 పరుగులతో ఉన్నాడు. ఇంగ్లండ్ స్కోరు: 109/1 (16). కాగా డకెట్-క్రాలీ కలిసి తొలి వికెట్‌కు 92 పరుగులు జోడించారు.

## భారత్‌కు రానున్న స్టార్ సాకర్ ప్లేయర్.. సచిన్, ధోనితో కలిసి బ్యాట్‌పట్టనున్న మెస్సీ!




ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటినా ఆటగాడు లియోనెల్ మెస్సీ త్వరలో భారత్‌లోకి రానున్నాడు. ఈ పర్యటనలో ఫుల్‌బాల్ మ్యాచ్ కాకుండా బ్యాట్‌పట్టి బరిలోకి దిగబోతున్నాడు. టీమిండియా దిగ్గజ ప్లేయర్ సచిన్ టెండూల్కర్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని, స్టార్ ప్లేయర్ విరాట్‌తో కలిసి మ్యాచ్ ఆడనున్నాడు. డిసెంబర్ 14న ముంబయిలోని వాంఖడేలో సెవెన్-ఎ-సైడ్ క్రికెట్ గేమ్‌లో పాల్గొనున్నట్లు తెలుస్తున్నది. మెస్సీ డిసెంబర్ 13 నుంచి 15 ముంబయి, ఢిల్లీ, కోల్‌కతాలో అభిమానులను కలిసేందుకు ఈ ప్రమోషనల్ టూర్ ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. ఈ పర్యటనలో సాకర్ స్టార్ క్రికెట్ మ్యాచ్‌లో ఆడనున్నట్లు సమాచారం. మెస్సీ భారత్‌కు వస్తే ఇది రెండోసారి. ఇంతకు ముందు 2011లో తొలిసారిగా పర్యటించనున్నాడు. కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడియంలో వెనిజులాతో ఇంటర్‌నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పాల్గొన్నాడు. డిసెంబర్ 14న మెస్సీ వాంఖడేలో జరిగి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని.. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో సచిన్, ధోనీ, రోహిత్, విరాట్ తదితర క్రికెటర్ ప్లేయర్లతో కలిసి మ్యాచ్ ఆడే అవకాశం ఉందని ముంబయి క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) వర్గాలు వెల్లడించాయి. ఈవెంట్ కోసం గ్రౌండ్‌ను బుక్ చేసేందుకు ఒక ఏజెన్సీ ఇప్పటికే ఎంసీఏను సంప్రదించిందని.. షెడ్యూల్ ఖరారైతే త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి. కోల్‌కతాలో చిన్నారుల కోసం మెస్సీ ఫుట్‌బాల్ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నాడు. ఈడెన్ గార్డెన్స్‌లో మెస్సీ గౌరవార్థం '%+ూాు జఖూ%' మ్యాచ్‌కు ఏర్పాట్లు చేయబోతున్నట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా.. కేరళలో అక్టోబర్, నవంబర్‌లో అర్జెంటీనా జట్టు ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనున్నది. ఈ మేరకు అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్‌తో కేరళ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఈ మ్యాచ్ ప్రణాళికలను నిలిపివేసినట్లు సమాచారం.

## అనుష్కా శెట్టి 'ఘాటి' రిలీజ్ అప్పుడేనా?



అనుష్కా శెట్టి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఘాటి'. ఈ సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో జాగర్ల మూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. జూలైలో విడుదల కావాల్సిన ఈ సినిమా రిలీజ్ వాయిదా పడిన సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమాను నవంబరులో రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారట మేకర్స్. వీఎఫ్ఎక్స్ వర్క్‌పై మరింత శ్రద్ధ పెట్టి, మంచి క్వాలిటీతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్నది టీమ్ ప్లాన్. దీంతో ఓ దశలో సెప్టెంబరులో రిలీజ్ అనుకున్నప్పటికీ నవంబరులో అయితే మరిన్ని థియేటర్స్ కూడా దొరకుతాయని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌కు మరింత సమయం లభిస్తుందని కూడా చిత్రయూనిట్ ఆలోచిస్తోందట. అయితే ఈ విషయంపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది. 'ఘాటి' సినిమా తెలుగు, తమిళ, హిందీ, మలయాళంతో సహా పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. ఈ సినిమాకు సంగీతం: నాగవెల్లి విద్యాసాగర్.

## శివకార్తికేయన్ 'మదరాశి' నుంచి 'సెలవిక కన్నమ్మా' రిలీజ్

తమిళ నటుడు శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం 'మదరాశి' ఈ సినిమాకు దిగ్గజ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీ లక్ష్మీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'అమరన్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత శివకార్తికేయన్ నుంచి ఈ సినిమా వస్తుండటంతో మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కన్నడ నటి రుక్మిణి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ మొదటి సింగిల్ 'సెలవిక కన్నమ్మా' అనే పాటను విడుదల చేశారు. లవ్ ఫెయిల్యూర్‌గా ఈ పాట ఉండబోతుందని లిరిక్స్ చూస్తే అర్థమవుతుంది.







## ఓటీటీలో 'హరి హర వీరమల్లు'.. నెలరోజుల్లోనే స్ట్రీమింగ్!


పవన్ కల్యాణ్ నటించిన తొలి పాన్-ఇండియన్ సినిమ 'హరి హర వీరమల్లు' నెలరోజుల్లోనే ఓటీటీలోకి రానుంది. ఈమేరకు సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. జులై 24న విడుదలైన ఈ చిత్రానికి క్రిష్, జ్యోతికృష్ణ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. సుమారు రూ. 250 కోట్లతో ఎ.ఎం.రత్నం నిర్మించారు. అయితే, మొదటి ఆటతోనే భారీ డిజాస్టర్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో సుమారు రూ. 110 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ మాత్రమే సాధించినట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి రానుందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. 'హరి హర వీరమల్లు' ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఆగష్టు 22న ఈ చిత్రాన్ని ఓటీటీలో విడుదల చేయాలని మొదట డీల్ సెట్ చేసుకున్నారట. అయితే, సినిమా డిజాస్టర్‌గా మిగలడంతో నిర్మాతలు తమ ప్లాన్‌లో మార్పులు చేస్తున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వైరల్ అవుతుంది. తాజా సమాచారం ప్రకారం వీరమల్లు డిజిటల్ విడుదల విషయంలో పరిశీలిస్తున్నారట.. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్ట్రీమింగ్‌కు తీసుకురావలనే ప్లాన్‌లో ఉన్నారట. అదే జరిగితే 30రోజుల్లోనే ఓటీటీలోకి వచ్చేసినట్లు అవుతుంది. అయితే, ఓటీటీ విడుదల విషయంలో మేకర్స్ ఎలాంటి ప్రకటన చేయలేదు. 'హరి హర వీరమల్లు' విడుదలతోపాటు వివాదాలను కూడా తీసుకొచ్చింది. కోహినూర్ వజ్రానికి చరిత్రలో ఒక ప్రత్యేక స్థానమున్నది. దానిది అంతర్జాతీయ ఖ్యాతి. అయితే, ఈ చారిత్రక అంశాల మధ్య వీరమల్లు అనే కల్పిత పాత్రను ప్రవేశపెట్టి ఈ సినిమా తీయడంతో చాలామంది తప్పుబట్టారు. కల్పిత వీరమల్లు ఔరంగజేబుతో పోరాడి గోల్కొండకు వజ్రాన్ని ఎలా తీసుకువస్తాడనేది సినిమా కథగా చెప్పడం ఏంటంటూ విమర్శించారు. ఫాంటసీ పేరుతో చరిత్రను వక్రీకరించడం.. ఆ వక్రీకరణ ద్వారా సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా సినిమా ఉందంటూ కొందరు పేర్కొన్నారు. ఇలా అనేక కారణాల వల్ల సినిమాకు ఎక్కువ నష్టం జరిగింది.

## కింగ్డమ్ ఫస్ట్‌డే కలెక్షన్స్.. కెరీర్ బిగ్గెస్ట్ ఓపెనింగ్

హీరో విజయ్ దేవరకొండ కోటి ఆశలు పెట్టుకున్న కింగ్డమ్ మూవీ జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు కొంత నెగెటివ్ టాక్ ఉన్నప్పటికీ పాజిటివ్ టాకే ఎక్కువగా వినిపిస్తోంది. దీంతో ఫస్ట్ రోజు కలెక్షన్స్ ఎంతన్నదానిపై అందరి దృష్టి పడింది. కానీ, ఎవరి లెక్కలకు అందనంతంగా భారీ కలెక్షన్స్ వచ్చాయి. కింగ్డమ్.. తొలి రోజు ఏకంగా రూ.39 కోట్లు రాబట్టింది.

**హిట్టు కొట్టినం :** ఈ మేరకు చిత్రయూనిట్ అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌ను రౌడీ హీరో షేర్ చేస్తూ మనం (హిట్) కొట్టినం అని సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ఇది విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్..! ఇకపోతే కింగ్డమ్ వీకెండ్‌లో రాలేదు, అందులోనూ హాలీడే అసలే లేదు. అయినా ఈ రేంజ్‌లో కలెక్షన్స్ రావడంతో విజయ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. లైగర్ మూవీ వచ్చినప్పుడు ఎన్నెన్ని మాటలన్నారు.. అప్పుడు ఎత్తిన నోళ్లు దించుకునేలా మా హీరో కింగ్డమ్‌తో సమాధానం చెప్పాడని సంతోషపడుతున్నారు.

**ఆ సినిమాలతోనే పోటీ :** అయితే ఈ చిత్రానికి.. మహావతార్ నరసింహ, సయారా చిత్రాల నుంచి గట్టి పోటీనే ఉంది. హరిహర వీరమల్లును జనాలు ఎలాగో లైట్ తీసుకున్నారు కాబట్టి ఇదేమంత పోటీ కాదు. మున్ముందు కింగ్డమ్ ఎన్ని బాక్సాఫీస్ రికార్డులు బ్రేక్ చేస్తుందో చూడాలి! కింగ్డమ్ సినిమా విషయానికి వస్తే.. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే హీరోహీరోయిన్లుగా నటించారు. సత్యదేవ్, వెంకటేశ్, కసిరెడ్డి కీలక పాత్రలు పోషించారు. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. అనిరుద్ రవిచందర్ సంగీతం అందించాడు




## నాని 'ది ప్యారడైజ్' గ్యాంగ్‌స్టర్ లుక్ వైరల్.. 2026లో మోస్ట్ అవైటెడ్ మూవీగా..!

దసరా విజయంతో నేషనల్ లెవెల్‌కి ఎదిగిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు మరోసారి డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో జట్టుకట్టాడు. ఈ కాంబినేషన్‌లో రూపొందుతున్న కొత్త యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను నాని కెరీర్‌లోనే అతిపెద్ద బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. 1980-90 సమయంలో హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా, ఈ ప్రాజెక్ట్‌ను 2026 మార్చి 26న గ్లోబల్‌గా విడుదల చేయనున్నారు. ఇటీవల లీక్ అయిన నాని లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో నాని మాస్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తున్న ఈ లుక్‌కి అభిమానులు ఫిదా అయ్యారు. "ఇది నాని కెరీర్‌లో బెస్ట్ లుక్" అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. గతంలో 'దసరా'లో వచ్చిన రఫ్ అండ్ టఫ్ లుక్‌ను మించి ఉండేలా ఈ గెటప్ ఉండడం సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. నాని ఈ సినిమాకోసం ఫిజికల్‌గా చాలా మారిపోయారు. లీన్‌గా, మసిల్డ్ బాడీతో అద్భుతంగా ట్రాన్స్‌ఫామ్ అయిన నాని, ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్‌తో స్క్రీన్‌ను షేక్ చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్.సినిమాకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మోహన్ బాబు, కయాదు లోహార్, రాఘవ జూయల్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన 'రా స్టేట్‌మెంట్' వీడియోకు విశేష స్పందన వచ్చింది. ప్యారడైజ్‌కి సంబంధించిన ప్రతి అప్డేట్‌కు ప్రేక్షకులు ఉత్సాహంగా స్పందిస్తున్నారు. ఈ క్రేజ్ చూస్తుంటే, 'ది ప్యారడైజ్' 2026లోనే కాదు, నాని కెరీర్‌లో కూడా ఓ మైలురాయిగా నిలవనుందని నిశ్చయంగా చెప్పవచ్చు. మూవీ కోసం ఫ్యాన్స్ అయితే ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## అశ్విన్‌బాబు బర్త్ డే స్పెషల్.. వచ్చినవాడు గౌతమ్ నుంచి పోస్టర్ రిలీజ్



అశ్విన్‌బాబు హీరోగా మామిడాల ఎం.ఆర్.కృష్ణ దర్శకత్వంలో టి.గణపతిరెడ్డి రూపొందిస్తున్న మెడికల్ యాక్షన్ మిస్టరీ 'వచ్చినవాడు గౌతమ్'. ఇవాళ (ఆగస్టు 1) అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకు విషెస్ చెబుతూ మేకర్స్ ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో అశ్విన్‌బాబు ఇంటెన్స్ లుక్‌లో కనిపించాడు. కాగా, ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. 'ధర్మం దారి తప్పినప్పుడు.. ఏ అవతారం రానప్పుడు.. వచ్చినవాడు గౌతమ్' అంటూ మంచు మనోజ్ వాయిస్ ఓవర్‌తో మొదలయ్యే టీజర్ కథానేపథ్యం, యాక్షన్ ఆసక్తిని రేకిత్తించాయి. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయ్యింది. ఇటీవల భారీ బడ్జెట్‌తో హైవోల్టేజ్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీతో ఈ యాక్షన్ సీక్వెన్స్ తీశారు.ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,%ఒుం% గణేష్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. %వీ =% వర్మా ఎడిటర్.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,